

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఆదివారం 15-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 297 రూ॥ 6.00



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## మంత్రివర్గంలో బెస్ట్ పర్ఫార్మర్‌గా పేరు తెచ్చుకున్న "పొంగులేటి"






## తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు



# డెడ్‌లైన్ విధించి పనిచేయడం ఆయన నైజం








- రెవెన్యూ శాఖలో కీలక సంస్కరణలు తెచ్చిన సమర్ధ నేత
- కేవలం పదిరోజుల్లో "వెలుగుమట్ల" సమస్యను పరిష్కరించిన నేత
- నిజమైన బాధితులను గుర్తించి ఇళ్ల పట్టాలు అందజేత
- డిసెంబర్ 9 నాటికి గృహప్రవేశాలు జరిపేందుకు ఇప్పటినుంచే చర్యలు
- పదెకరాల్లో మోడల్ కాలనీ నిర్మాణం
- సమర్ధవంతమైన పనితీరుతో మంత్రివర్గంలో స్థానం సుస్థిరం
- ఆదేశాలివ్వడమే కాదు, క్షేత్రస్థాయి పర్యవేక్షణ ఆయన పనితీరుకు నిదర్శనం
- ఖమ్మం జిల్లాను అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తున్న ముగ్గురు మంత్రులు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెలుగుమట్ల బాధితులకు పదిహేను రోజుల్లోగా ఇళ్ల పట్టాలిస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకొని మడమతిప్పని నాయకుడిగా నిరూపించుకున్నారు. ఇచ్చిన మాట ప్రకారమే మార్చి 11న ఉపముఖ్యమం త్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావులతో కలిసి 311 మంది బాధితులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేశారు. మంత్రిగా ఆయన ఏ విషయంలోలైనా వేగంగా స్పందించి అనుకున్నదానికంటే పని పూర్తిచేస్తారన్న పేరుంది. ఆ పేరును వెలుగుమట్ల బాధితుల విషయంలో కూడా మార్చి 1న ఇచ్చిన హామీ ప్రకారం నాలుగు రోజుల ముందే ఈ ప్రక్రియను పూర్తిచేసి సెభాష్ అనిపించుకున్నారు.

గత ఫిబ్రవరి నెలలో వెలుగుమట్ల (ఖమ్మ) భూదాన్ భూముల్లో అక్రమంగా ఇళ్లు నిర్మించుకున్నారంటూ పేదల ఇళ్లను కూల్చివేతతో వివాదం రాజుకుంది. జిల్లాకు చెందిన ముగ్గ రు నాయకులు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తుండటంతో విపరీతమైన ఆరోపణలు వచ్చాయి. సోషల్ మీడియాలో ఇష్టానుసారం వార్తలు రావడంతో ఈ ముగ్గురు మంత్రు లు చాలా ఇబ్బంది పడిన మాట వాస్తవం. తమపై వస్తున్న ఆపవాదులనులను అసత్యాలని నిరూపించేందుకు ముగ్గురు మంత్రులు తక్షణమే రంగంలోకి దిగి సమస్య పరిష్కారానికి అడుగులు ముందుకు వేసారు. ఆవిధంగా చర్యలు తీసుకున్న తర్వాత మార్చి 11న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తన చేతుల మీదుగా బాధితులకు పట్టాలు పంపిణీ చేశారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు "నష్ట నివారణ చర్యల్లో" కీలక పాత్ర పోషించారు. అర్హులైన బాధితులను గుర్తించాలని కలెక్టర్‌ను అదేశించడమే కా కుండా, మోడల్ కాలనీగా అభివృద్ధి చేయడానికి పదెకరాల భూమిని గుర్తించాలని సూ చించారు. ఆదిశగా ఆయన వ్యక్తిగతంగా ఈ సమస్యను ఒక కొలిక్కి తెచ్చేందుకు కృషిచేశారు.

ఇక రెవెన్యూ, గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రంగంలోకి దిగి, తన శాఖకు చెందిన సమస్యే కావడంతో, ఖాళీ చేయించిన కుటుంబాలకు కావలసిన భూమినిఎంపిక చేయడంలో కీలక పాత్ర పోషించారు. గుర్తించిన భూమికి వారంలోగా నిర్మాణానికి అవసరమైన నీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పూర్తి చేస్తామని స్పష్టం చేశా రు. ఆవిధంగా ముగ్గురు మంత్రులు గత కొద్దికాలంగా అనవసర రాద్ధాంతానికి కారణమైన వెలుగుమట్ల వివాదానికి ముగింపు పలికారు. అంతేకాదు ఈ ఏడాది డిసెంబర్ 9నాటికి ఇళ్ల నిర్మాణం పూర్తిచేసి ముఖ్యమంత్రిచేత గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహిస్తామని కూడా స్పష్టం చేయడం విశేషం. బాధితులను ప్రస్తుతం కొన్ని తాత్కాలిక షెల్టర్లకు తర లించారు. ఖమ్మంలోని అంబేద్కర్ భవన్, తదితర ఫంక్షన్ హాళ్లలో 700 బాధితులకు స దుపాయం కల్పించగా, మరికొంతమందిని కూల్చివేతల ప్రక్రియ పూర్త యిన వెంటనే ప్ర భుత్వ పునరావాస కేంద్రాలకు కలెక్టర్ తరలించారు.

ఇక రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి బాధిత కుటుంబాలకుఅనుకున్న ప్రకారం మోడల్ కాలనీ నిర్మాణం పూర్తిచేసి, వీరితో గృహప్రవేశాలు పూర్తిచే యించాలన్న కృతనిశ్చయంతో వున్నారు. కాలనీ నిర్మాణానికి అవసరమైన విశాలమైన రోడ్లు, విద్యుత్, తాగునీటి సదుపాయాలు కల్పిస్తారు. ఇక పారిశుధ్య కార్యక్రమం కింద స మగ్రమైన రీతిలో మురుగునీటి పారుదల సౌకర్యాన్ని కల్పించనున్నారు. అంతేకాదు కాలనీలో ఒక ఆసుపత్రి, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను నిర్మిస్తారు. ప్రభుత్వ వీటిని మిగిలిన 16ఎకరాల స్థలంలో నిర్మిస్తారు. వీటితో పాటు ఒక కమ్యూనిటీ హాల్‌ను, కమర్షియల్ కాం ప్లెక్స్‌ను నిర్మాణాలు కూడా పూర్తిచేస్తారు. ఈ శాఖ మంత్రి కావడంతో పొంగులేటి శ్రీని వాసరెడ్డి ప్రత్యేకంగా ఈ పనులను పర్యవేక్షించనున్నారు. ప్రజాప్రభుత్వంలో నిరుపేదలకుఎట్టిపరిస్థితుల్లో అన్యాయం జరగనివ్వబోమన్న సత్యాన్ని నిరూపించే దిశగా ముఖ్యంగా వివాదాస్పద వెలుగుమట్ల బాధితుల విషయంలో ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవెన్యూ,గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు చర్యలు తీసుకుంటున్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్షేత్రస్థాయిలో ఎంతో చురుగ్గా పనిచేశారు. క్షేత్రస్థాయిలోఅధికార్లతో సామాజిక–ఆర్థిక సర్వే చేయించారు. సుమారు 412మంది బాధితులను గు ర్తించగా తొలిదశలో 311మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అనర్హులకు జాబితాలో చోటు లేకుండా పారదర్శకంగా సకల జాగ్రత్తలు తీసుకున్నారు. "పేదవాడి కన్నీరు తుడవడమే తన ధ్యేయం"గా పొంగులేటి పనిచేస్తున్నారు. వెలుగుమట్ల కూల్చివేతల విషయంలో తన పై వచ్చిన ప్రతికూలతను మానవతా దృక్ప థంతో వ్యవహరించి బాధితులకు శాశ్వత పునరావాసం కల్పిం చడం ద్వారా సానుకూలంగా మలచుకోవడం ఆయన సమర్థ నాయకత్వాన్ని వెల్లడిస్తోంది.

కేవలం స్థానిక సమస్యలకే కాదు రాష్ట్ర వ్యాప్తంగా భూ సమస్యల పరిష్కారం కోసం "భూ భారతి పోర్టల్"తో పాటు కొత్త రెవెన్యూ చట్టాన్ని అమల్లోకి తేవడంలో కీలకంగా వ్యవహ రిస్తున్నారు. ధరణి సమస్యలను పరిష్కరిస్తూ సుమారు 2.35లక్షల పెండింగ్ మ్యుటేషన్ల ను క్లియర్ చేయడం ఆయన ప్రతిభకు, నిబద్ధమైన పనితీరుకు నిదర్శనం. ధరణి పోర్టల్ లో అప్పీలు చేసుకునే అవకాశం పరిమితంగా వుండేది. ఈ ఇబ్బందిని అధిగమించే రీతిలో, తహసీల్దార్, ఆర్డీఓ, కలెక్టర్ స్థాయిల్లోనే సమస్యను పరిష్కరించుకునే వెసులుబాటు కల్పించడం భూభారతి చట్టం ప్రత్యేకత. ఆధార్ కార్డు తరహాలోనే ప్రతి కమతానికి 12అం కెలతో కూడిన "భూదార్ నెంబరు"ను కేటాయిస్తారు. దీని ద్వారా భూమికి సంబంధించిన పూర్తి వివరాలు, మ్యాప్‌లు అందుబాటులో వుంటాయి. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియుసర్వే విభాగాలను ఒకే ఛత్రం కిందికి తెచ్చారు. దీనివల్ల భూమి రిజిస్ట్రేషన్ కాగానే ఆ టోమేటిక్‌గా మ్యుటేషన్ జరిగేలా, వారసత్వ భూములు ఎటువంటి జాప్యం లేకుండా బదలాయింపు జరిగేలా నిబంధనలు రూపొందించారు. క్షేత్రస్థాయి పరిస్థితులను బట్టి సాదా బైనామాలను క్రమబద్ధీకరించే అవకాశం కల్పించారు. ఫిర్యాదులు, అప్పీళ్ల విషయంలో రైతులనుంచి ఎటువంటి ఫీజులు వసూలు చేయరు. ఆబాదీ, గ్రామకంఠం భూములకు కూడా యాజమాన్య హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ చట్టాన్ని కొన్ని మండలాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్నారు. ఈ ఏడాది చివరి నాటికి "ఇంటిగ్రేటెడ్ డిజిటల్ సిస్టమ్" అందుబాటులోకి రానుంది. దీనిద్వారా రైతులు ఒక్క క్లిక్‌తో తమ భూముల వివరాలు తెలుసుకోగలుగుతారు. ధరణికి, భూభారతికి వున్న ప్రధానమైన తేడా ఏంటంటే, ధరణిలో కేవలం డిజిటల్ రికార్డులుండగా, భూభారతిలో డిజిటల్‌తో పాటు మాన్యువల్ రికార్డులను కూడా నిర్వహిస్తారు. రాష్ట్రంలోని 18లక్షల ఎకరాల భూములు వివాదాల్లో వుండటం వల్ల పార్ట్–బి (నిరోధిత జాబితా)లో వుండిపోయాయి. ఇప్పుడు కొత్తగా తెచ్చిన భూభారతి ద్వారా సమస్యలు పరిష్కరించి అసలైన యజమా నులకు పట్టాదార్ పాస్ పుస్తకాలు అందిస్తు న్నారు. రెవెన్యూ శాఖలో ఇన్ని మార్పులు తీసుకొ చ్చిన ఘనత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిదే అనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.

రాష్ట్ర వ్యాప్తం గా మూడులక్షల ఇళ్లను నిర్మించే లక్ష్యాన్ని సాధించాలన్న తపన ఆయనలో బాగా కనిపిస్తున్నది. ఈ దిశగా అధికార్లను పరుగులు పెట్టిస్తున్నారు. మార్చి నెలాఖరుకు మొదటి విడత పూర్తిచేసి, ఏప్రిల్ నుంచి రెండో విడత ప్రారంభించాలన్న కృతనిశ్చయంతో వున్నారు. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో "బెస్ట్ పర్మాఫర్మర్"గా పొంగులేటి ఇప్పటికే పేరు తెచ్చుకున్నారు. ఇచ్చిన మాటను తూచా తప్పకుండా అమలు చేయడం, పనులపై పూర్తి అవగా హనతో అధికార్లపై పట్టు సాధించి పనులు చేయించడం ఆయన ప్రత్యేకత. ఈ లక్షణమే ఆయన్ను విలక్షణ నాయకుడిగా గుర్తింపు తెచ్చింది.

అంతదాకా ఎందుకు, ఎన్నో ఏళ్లుగా ఏటూ తేలని, వెలుగుమట్ల భూముల వివాదాన్ని కేవలం పదకొండు రోజుల్లో పరిష్కరించి, బాధితులకు పునరావాస సదుపాయం ఘనత పొంగులేటిదే అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. దీంతో ఇప్పటివరకు ఆ భూముల్లోతాము నిర్మించుకున్న ఇళ్ల విషయంలో సందిగ్ధంతో వున్న బాధితులకు ఇప్పుడు శాశ్వత పరిష్కారం లభించినట్లయింది. మార్చి నెలాఖరుకు లక్ష ఇందిరమ్మ ఇళ్లలో గృహప్రవేశా లు నిర్వహించాలన్నది ఆయన లక్ష్యం. ఇందుకోసం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయిస్తున్నారు.

భూముల సర్వే విషయంలో ఇప్పటివరకు అనుసరిస్తున్న సంప్రదాయ విధానానికి స్వస్తి పలికి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తెచ్చారు. భూ రికార్డులు మరింత కచ్చితంగా వుండేందుకు వీలుగా జీపీఎస్, డీజీపీఎస్ రోవర్ పరికరాలను ప్రవేశ పెట్టారు. ఇక రెవెన్యూ శాఖను కేవలం పన్నులు వసూలు చేయడానికి మాత్రమే కాకుండా, ప్రజా సేవకు పనిచేసేవిధంగా తీర్చిదిద్దారు. రెవెన్యూ శాఖను ప్రజలకు మరింత చేరువ చేసే క్రమంలో ఇప్పటివరకు అద్దె ఇళ్లలో కొనసాగుతున్న 230 తహసీల్దార్, ఆర్డీవో కార్యాల యాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రణాళికలు రచించారు. ఇందిరమ్మ ఇళ్ల ని ర్మాణంలో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా, ఒక్కొక్క ఇంటికి అందించే రూ. 5లక్షలను నేరుగా లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నాలుగు విడతలుగా జమ అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

రెవెన్యూగృహ నిర్మాణ శాఖలతో పాటు ఆయన సమాచార పౌరసంబంధాలశాఖను కూడా నిర్వహిస్తున్నారు. ఈ మూడు శాఖలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న మంత్రిగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు తెచ్చుకున్నారు. ఆయన సొంత జిల్లా అయిన ఖమ్మం జి ల్లాలో పూర్తిగా పది స్థానాలను కాంగ్రెస్ ఖాతాలోకి వచ్చేలా చేసిన ఘనత ఆయనదే. ఆ విధంగా ఆయన సొంత జిల్లాతో పాటు, కేబినెట్‌లో కూడా తన స్థానాన్ని పదిలం చేసుకు న్నారు. పనితీరు విషయంలో ఆయన ప్రభుత్వం, ప్రజలనుంచి పూర్తి మార్కులు సంపా దించుకున్నారు. పొంగులేటి విజయంలో ఆయన పాటించే "డెడ్‌లైన్" అంశం చాలా కీల కం. ఆయన సాధిస్తున్న విజయాలకు దీన్ని పాటించడమే ప్రధాన కారణం. అంతేకాదు ఆయన కేవలం ఆదేశాలివ్వడానికే పరిమితం కారు. క్షేత్రస్థాయిలో పనుల తీరును ఎప్పటి కప్పుడు స్వయంగా పర్యవేక్షిస్తుంటారు. ఆయన పాటించే "డెడ్ లైన్" వల్ల తక్కువ సమ యంలో ఎక్కువ ఫలితాలు చూపగలు గుతున్నారు.




## హనుమకొండ జిల్లా "సివిల్ సప్లై ట్రాన్స్‌పోర్ట్" టెండర్లలో "గోల్మాల్"?



త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్‌గా



21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



ఆదివారం 15-03-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 297 రూ॥ 6.00




## తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

- 5.28 లక్షల మంది విద్యార్థులు హాజరు
- అరగంట ముందుగానే కేంద్రాలకు అనుమతి

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి

04 లో

## ఒక్క అభ్యర్థి కోసం పరీక్షా కేంద్రం తీరా పరీక్షకు హాజరు కాని విద్యార్థి

నాగర్‌కర్నూలు, నేటిధాత్రి:
నాగర్‌కర్నూలు జిల్లాలో విచిత్ర

04 లో

## ఇంట్లో తండ్రి మృతదేహం... పరీక్ష హాల్లో విద్యార్థి

మెదక్ జిల్లాలో కంటతడి పెట్టించిన ఘటన

మెదక్, నేటిధాత్రి:
మెదక్ జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తండ్రి రోడ్డు

04 లో

## యాదాద్రి జిల్లాలో విషాద ఘటన

తండ్రి మరణించినా పరీక్షకు హాజరైన విద్యార్థి

యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
యాదాద్రి భువనగిరి జిల్లాలో తండ్రి మరణించిన బాధలోనూ ఓ విద్యార్థి

04 లో




# తిరుపతి లడ్డు రాజకీయానికి స్వస్తి పలకాలి

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## సీబీఐ -సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసినతర్వాత కూడా ఇది అవసరమా?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

## లడ్డూపై అనవసర పిటిషన్లు దాఖలు చేయొద్దన్న సుప్రీం కోర్టు

### జంతు కొవ్వు లేదని సీబీఐ తేల్చిన తర్వాత కూడా ఇంకా రాజకీయమంటే ఏలా?

హైదరాబాద్, నేటిధాత్రి:
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేరే అంశమే లేనట్టు తిరుపతి లడ్డూ చుట్టూనే ఇవి తిరుగుతుండటం విచిత్రమనిపిస్తోంది. ముఖ్యంగా హిందువుల మనోభావాలను కేవలం హిందూ నాయకులే దెబ్బ తీసేలా వ్యవహరిస్తుండటం బాధాకరంగా పరిణమిస్తోంది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆనందంతో తన్మయత్వంలో మునిగిపోతారు. తిరుమ ల అంటేనే ఒక విధమైన అలౌకిక ఆనందం కలుగుతుంది. ఇన్ని వందల సంవత్సరాల కాలం లో ఎన్నో పరిణామాలు జరిగినా చిద్విలాసంగా శ్రీవేంకటేశ్వరుడు కలియుగ ధర్మాన్ని వీక్షిస్తూ దుష్టులను శిక్షిస్తూ సద్వర్తనులను కాపాడుతూ అందరికీ ఇలవేల్పుగా వెలుగుతున్నారు. అటువంటి స్వామివారి ఆలయాన్ని కూడా రాజకీయాల్లోకి లాగి రచ్చరచ్చ చేస్తూ, స్వప్రయోజనాలు కాపాడుకునే కుచ్చిత వ్యవహారశైలి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొనసాగుతోంది. రాజకీయ ఆధిపత్య వైకుంఠపాళిలో భక్తులు అతిపవిత్రమైన స్వామివారి ప్రసాదంగా భావించే లడ్డూను బజార్లో కి లాగి యదేచ్ఛగా దాని నాణ్యతను, దానిపై భక్తులకున్న అచంచల నమ్మకాన్ని, భక్తి ప్రపత్తులను సమూలంగా దెబ్బదీసే ఈ హనన రాజకీయాలు హిందువుల హృదయాలను శూలాలుగా తొలిచేస్తున్నాయి. రాజకీయాలు చేయడం సహజమే కానీ, మరీ ఇంతటి నీచంగా భక్తుల మనోభా వాలను దెబ్బతీసే విధంగా అవి దిగజారిపోవడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఒక ఆట లో క్రీడాకారుల సామర్థ్యంపై విజయావకాశాలుంటాయి. కొన్ని సందర్భాల్లో చిన్న పొరపాట్లు టీమ్ ఓటమికి కారణమవుతుండటం కూడా మనకు తెలుసు. అదేవిధంగా రాజకీయాల్లో కూడా గెలుపోటములు సహజం. నాయకుడి పనితీరును బట్టే ప్రజలు ఓట్లేస్తారు తప్ప, అసమర్థ నాయకుడిని ఏరికోరి ఏ ఓటరు తన నెత్తిన పెట్టుకోవడానికి ముందుకు రాడు. ఈ నేపథ్యంలో అధికారం లో ఎవరు వున్నా, తమ పనితనాన్ని చూపి ప్రజల మనసును గెలుచుకోవాలి తప్ప, వారి సెంటిమెంట్‌ను బలంగా దెబ్బకొట్టి ఓటర్లను తనకు అనుకూలంగా మలచుకోవాలనుకోవడం అత్యంత దారుణ రాజకీయమని చెప్పక తప్పదు. ప్రజాప్రతినిధులు ఈ లడ్డూ విషయమై బహిరంగ వ్యాఖ్యలు చేయకుండా అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం తాజా పరిణామం. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

04 లో

- తిరుమలలో అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు
- మరింత కఠినంగా నెయ్యి సేకరణ నిబంధనలు
- కర్ణాటక పాల సమాఖ్యకే తిరిగి నెయ్యి సరఫరా అప్పగింత
- ఒక్క దేవాలయ సమస్యను సాగదీస్తే ఓట్లు రాలతాయా?
- రాజకీయం బూమరాంగ్ అయితే నిందా మునగడం ఖాయం
- అతి రాజకీయాలు అనర్థ దాయకం
- రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలి



## నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

- తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం
- కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు

06 లో




# అసెంబ్లీలో ప్రధాన సమస్యలే అజెండా కావాలి!

- బడ్జెట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ అవసరం
- మూసీ ప్రక్షాళన, వెలుగమట్ల ఘటనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటేనే ప్రజల్లో నమ్మకం

04 లో

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాలి అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికార-విపక్షాల మధ్య మాటల యుద్ధానికి

# అభివృద్ధి చేసే బాధ్యత నాది



## బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర

### కరీంనగర్ మహాలశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు

- స్థానిక కార్పోరేటర్లతో కలిసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ

కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట

కరీంనగర్, నేటిధాత్రి:
కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.



## టాంజానియాకు టెక్నాలజీ సహకారం.. ముందుకొచ్చిన తెలంగాణ

టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ

హైదరాబాద్, నేటిధాత్రి :
టాంజానియాతో వ్యూహాత్మక

06 లో

## హరీశ్‌రావును కలిసిన శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి



హైదరాబాద్, నేటిధాత్రి:
మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ హైదరాబాద్‌లోని హరీశ్‌రావు నివాసానికి వచ్చిన స్వామిజీ.. ఆయనకు ఆశీస్సులు అందజేశారు.
అనంతరం కోకాపేట నియోపోలిస్‌లోని శ్రీ రాజశ్యామల దేవస్థానంలో ఈ నెల 19 న జరగనున్న ప్రభవ నామ సంవత్సర ఉగాది ఆస్థానం, అలాగే 27న జరగనున్న శ్రీరామనవమి వేడుకలకు హాజరుకావాల్సిందిగా హరీశ్ రావును స్వామిజీ సాదరంగా ఆహ్వానించారు.

## 'మూసీ నదికి పునరుజ్జీవం'పై నేడు కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్..!



హైదరాబాద్, నేటిధాత్రి:
మూసీ నదికి పునరుజ్జీవం పేరుతో

06 లో

# "కిరణ్" చెప్పిందే చట్టం చేసిందే రిజిస్ట్రేషన్స్?




## చట్టాన్ని తుంగలో తొక్కుతున్న తహసీల్దార్ "కిరణ్"?

## ఫామ్ ల్యాండ్ పేర పట్టాలు.. మండలంలో అడ్డగోలు రిజిస్ట్రేషన్లు!

- అక్రమార్కులకు తహసీల్దార్ అండదండలు?
- ఫామ్ ల్యాండ్ పేరుతో జరుగుతున్న అక్రమ రిజిస్ట్రేషన్లు?
- బ్రోకర్లను నమ్మి అమాయక ప్రజలు బలి?
- పోలీస్ శాఖ ఏర్పాటు చేస్తున్న ఫ్లెక్సీలే నిదర్శనం?
- హైదరాబాద్ నుంచి వచ్చే బ్రోకర్లను నమ్మొద్దని పోలీస్ శాఖ హెచ్చరిక?
- బ్రోకర్లను నమ్మి మోసపోవద్దని పోలీస్ శాఖ సూచన?
- ఫామ్ ల్యాండ్స్ రిజిస్ట్రేషన్లు జరుగున్నాయని అప్రమత్తం చేస్తున్న పోలీసులు?
- అయినా అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న తహసీల్దార్ "కిరణ్"?

**పూర్తి వివరాలు త్వరలో మీ "నేటిధాత్రి"లో...**

## ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు

- పెళ్లికి నిరాకరించిన యువతికి ఎయిడ్స్ ఇంజెక్షన్
- ఫిర్యాదుతో రంగంలోకి దిగి అరెస్ట్ చేసిన పోలీసులు

04 లో







- ఆయన నాయకత్వం వుంటే రెట్టింపు వార్డుల్లో విజయం సాధ్యమయ్యేది!
- ప్రత్యర్థికి బలం వున్న ప్రాంతాల్లో కూడా ఓట్లు రాబట్టే సామర్థ్యం
- హిందూత్వను బలంగా ముందుకు తీసుకెళ్లగలిగిన నేత
- అంతర్గత విభేదాలున్నా పార్టీని ముందుకు తీసుకెళ్లే సామర్థ్యం
- కాంగ్రెస్ వైఫల్యాలను గట్టిగా నిలదీసిన నేత
- ప్రత్యర్థులు కూడా ఆయన సామర్థ్యాన్ని అంగీకరించ తప్పదు
- కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీని మలచే చాతుర్యం
- రేవంత్ దూకుడుకు సరైన సమాధానం బండి సంజయ్
- కాంగ్రెస్ స్పీడును నిరోధించగల దిట్ట
- రాష్ట్ర బీజేపీకి దిక్సూచి కాగల సమర్థత బండి సంజయ్ సొంతం



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# బీజేపీని పీడిస్తున్న బండి సంజయ్ లేని లోటు!!

## రేవంత్‌ను ఢీకొట్టే సత్తా ఒక్క బండి సంజయ్‌కి మాత్రమే సొంతం

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రస్తుతం తెలంగాణలో బీజేపీ ఫైర్‌బ్రాండ్ నాయకుడెవరని ఎవరైనా ప్రశ్నిస్తే వెంటనే వచ్చే సమాధానం బండిసంజయ్ అని! ప్రత్యర్థులపై సంచలనాత్మక ఆరోపణలతో గుక్కతిప్పుకోనియకుండా చేసే సామర్థ్యం ఆయన సొంతం. ప్రత్యర్థులు బలంగా వున్న ప్రాంతాల్లోకి చొచ్చుకొని పోయి మరీ ఓటర్లను తనవైపు తిప్పుకోగలిగే సమర్థ నాయకుడు. ప్రస్తుత కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లోఏఐఎంఐఎంకు గట్టి పట్టున్న ప్రాంతంగా పేరుపొందిన కాశ్మీర్‌గడ్డను బీజేపీ ఖాతాలో వేసిన ఘనత బండి సంజయ్‌దే! ఆర్ఎస్ఎస్/బీజేపీ కార్యకర్తగా తన కెరీర్‌ను ప్రారంభించిన బండి సంజయ్ మూడుసార్లు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. ముఖ్యంగా ఆర్ఎస్/బీజేపీ నేపథ్యం కార్యకర్తల సమీకరణతో పాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను దీటుగా ఎదుర్కొని మట్టి కరిపించే రీతిలో వారిని ముందుకు నడిపించిన ఘనత బండి సంజయ్‌కే దక్కుతుంది. కరీంనగర్ కార్పొరేషన్‌లో 66 స్థానాల్లో 30 స్థానాలు బీజేపీ కైవసమయ్యాయంటే అది బండిసంజయ్ ఘనతనే. అంతేకాదు ఇండిపెండెంట్ల సహాయంతో మెజారిటీ సాధించి కరీంనగర్ కా ర్పొరేషన్ పై మొట్టమొదటిసారి కాషాయ జెండాను ఎగురవేయించిన నాయకత్వ పటిమ కూడా బండి సంజయ్‌దే! కరీంనగర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం ఇప్పటివరకు రూ.1500 కోట్లు ఖర్చు చేసిందని, బీజేపీని గెలిపిస్తే కార్పొరేషన్‌కు మరో రూ.500 కోట్లు తె ప్పించే బాధ్యత తనదంటూ దూకుడుగా, ఆత్మవిశ్వాసంతో ఆయన చేసిన ప్రసంగాలు ప్రజల్లోకి బాగా చొచ్చుకెళ్లాయి. ఇతర పార్టీల నాయకులు ఇంత ధైర్యంగా హామీలు ఇచ్చినట్టు మనకు కనిపించదు.

నిజానికి బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా వున్నప్పుడు, అంతకుముందు 7%గా వున్న పార్టీ ఓటు షేర్‌ను ఏకంగా 33%కు పెంచగలగడం ఆయనలోని నాయకత్వ పటిమకు నిదర్శ నం. సరిగ్గా ఇదేమాదిరి తమిళనాడులో అన్నామలై తన వాగ్ధాటి ప్రసంగాలతో బీజేపీ ఓటుషేరును గణనీయంగా పెంచగలిగారు. దూకుడు, నాయకత్వ లక్షణాల్లో ఈ ఇద్దరు నేతల్లో సారూప్యతకనిపిస్తుంది. కాగా కరీంనగర్ కార్పొరేషన్‌లో సాధించిన విజయం తెచ్చిన ఉత్సాహంతో ఆయనఈసారి జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా ఇదే విధంగా కాషాయ ప్రభంజనాన్ని సృష్టిస్తామని ప్రక టించడ ద్వారా బీజేపీ క్యాడర్‌లో మరింత ఉత్సాహాన్ని నింపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం జీహెచ్ఎంసీని, మూడు కార్పొరేషన్లుగా అంటే...హైదరాబాద్, సైబరాబాద్ (శేర్‌లింగంపల్లి), మల్కాజ్‌గిరిలుగా విడగొట్టిన నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈసారి కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించడంలో బండి సంజయ్ కీలక పాత్ర పోషించారనడంలో ఎంతమాత్రం సందేహంలేదు. బండి సంజయ్ నాయకత్వశైలి మిగిలిన నాయకులకు భిన్నం. ప్రజలను ఆకట్టుకునే స్థాయి దూకుడు ప్రసంగాలు, మొదటినుంచి పార్టీని నమ్ముకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ప్రధానంగా అనుసరించే వ్యూహం. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో దాదాపు 80% టిక్కెట్లు ఎప్పటినుంచో పార్టీలో పనిచేస్తున్నవారి కే దక్కడానికి ప్రధాన కారణం బండి సంజయ్ చొరవే! ఈసారి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో "బండి" పూర్తిగా భిన్నమైన రీతిలో ప్రచారం నిర్వహించారు. నగరాలకు, పట్టణాలకు కేంద్రం అందిస్తున్న నిధుల వివరాలు, ప్రధాని మోదీ అజెండాను బాగా ప్రజల్లోకి తీసుకెళ్లగలిగారు. ముఖ్యంగా తనదైన శైలిలో వారికి అర్థమయ్యేలా చెప్పడంలో ఆయన సాధించిన విజయం పార్టీని రెండు కార్పొరేష్లలో మొదటిసారి అతిపెద్ద పార్టీగా అవతరించేలా చేసింది.

పట్టణ స్థానిక ఎన్నికల్లో సత్తా చూపినప్పటికీ, కాంగ్రెస్ (52% వార్డులు), బీఆర్ఎస్ (27% వా ర్డులు)ల తర్వాత మూడోస్థానికే (10.1% వార్డులు) పరిమితం కావడం పార్టీ బలోపేతం కావడానికి ఇంకా చాలాదూరం ప్రయాణించాలన్నది స్పష్టమవుతోంది. బండి సంజయ్ తర్వాత రాష్ట్రానికి పార్టీ అధ్యక్షులుగా జి. కిషన్‌రెడ్డి వ్యవహరించగా ప్రస్తుతం ఎన్. రామచంద్రరావు కొనసాగు తున్నారు. నిజానికి బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష స్థానం నుంచి తప్పించడం అధిష్టానం చేసిన చారిత్రక తప్పిదంగా పరిగణిస్తున్నారు. ఆయన దూకుడు శైలి పార్టీని ఒకరకంగా పరుగులు




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

పెట్టించిందనే చెప్పాలి. ఇప్పటికీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రాంతాల్లో పార్టీని గతంలో కంటే మెరుగైన స్థితిలో నిలిపారనడానికి కరీంనగర్, నిజామాబాద్‌ల్లో సాధించిన విజయాలే ఉదాహరణ. ఆయన మార్గదర్శకత్వంలో ప్రస్తుత పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు పనిచేయ డంతో కరీంనగర్‌లో మొట్టమొదటిసారి 30 డివిజన్లలో పార్టీ అభ్యర్థులు గెలుపు సాధించారు. ప్రస్తుతం కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా వున్న ఆయన రాష్ట్ర అధ్యక్షపదవికోసం తాను రేస్‌లో లేనని, కేంద్రమంత్రి విధుల్లో కొనసాగుతానని స్పష్టం చేయడం గమనార్హం. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయన పార్టీ అధ్యక్షుడిగా వున్నట్లయితే, పార్టీ పరిస్థితి మరోలా వుండేదన్న భావన అంతర్గతంగా చాలామంది నాయకుల్లో వ్యక్తమవుతున్న అభిప్రాయం. ఇదిలావుండగా పార్టీలో ప్రస్తుతం పాత కాలంనుంచి పనిచేస్తున్నవారు, కొత్తగా పార్టీలో చేరిన నాయకుల మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా చెప్పుకోవాలంటే బండి సంజయ్, ఈటెల రాజేందర్ లమధ్య ఇప్పటికీ పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి! 2025లో జరిగిన స్థానిక పంచాయతీ ఎన్నికలకోసం పార్టీ సన్నద్ధమయ్యే ప్రక్రియ సందర్భంగా మళ్లీ వీరిద్దరి మధ్య విభేదాలు భగ్గుమన్నాయి.బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడిగా వున్నప్పుడు కూడా వీరి సఖ్యత ఉప్పు-నిప్పు మాదిరిగా వుండేదన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బండి సంజయ్‌కు రాష్ట్ర పార్టీ పగ్గాలు అప్పగిస్తే వీరిద్దరి మధ్య విభేదాలు మరింత తీవ్రమై, పార్టీకి నష్టం కలుగుతుందని చేస్తున్న కొందరి వాదనలో నిజం లేకపోలేదు! అప్పట్లో బీజేపీలో వున్న సినీతార విజయశాంతి ఒక సందర్భంలో మాట్లాడుతూబీఆర్ఎస్‌తో కుదిరిన రహస్య ఒప్పందం మేరకే బండి సంజయ్‌ను పార్టీ అధ్యక్ష పదవిని తప్పించారని ఆరోపించడం అప్పట్లో సంచలనం సృష్టించింది. అధికార బీఆర్ఎస్‌కు ఇబ్బందికరంగా మారినందుకే ఈ పనిచేశారన్నది ఆమె మాటల్లోని అంతరార్థమని భావించాలి. ఈ పరిణామాలను చక్కదిద్దేందుకే అధిష్టానం పార్టీ స్థిరీకరణ ప్రక్రియలో భాగంగా ఎన్. రామచంద్రరావుకు అ ధ్యక్షస్థానం కట్టబెట్టింది. ఎందుకంటే ఆయన పార్టీలో అజాత శత్రువు మాత్రమే కాదు, ఆర్ఎస్ఎస్‌తో బలమైన సంబంధాలున్న నేత!

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూకుడు వ్యవహారశైలిని అడ్డుకోవాలంటే ఫైర్ బ్రాండ్ బండి సంజ య్ మాత్రమే సరైన నాయకుడన్న అభిప్రాయం వుంది. 2020 జీహెచ్ఎంసీ ఎన్నికలు (48 స్థానాల్లో గెలుపు), తాజా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో (30 డివిజన్లు) విజయసాధన కేవలం బండి సంజయ్ కీలకంగా వ్యవహరించడంవల్లనే సాధ్యమైందని ఈ ప్రాంతాలకు చెందిన పార్టీ కేడర్‌లో స్పష్టమైన అభిప్రాయముంది. గతంలో "ప్రజా సంగ్రామ యాత్ర" పేరుతో బండి సంజయ్ నిర్వహించిన పాదయాత్ర అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కుదిపేసిందని, ఇప్పుడుకాంగ్రెస్‌ను దెబ్బతీయాలంటే అటువంటి యాత్ర అవసరమని పార్టీ క్యాడర్ భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆయన్ను పదవినుంచి తప్పించడంలో ఒక్కసారిగా చల్లారిన ఊపు, మళ్లీ ఈ ప్రజాసంగ్రామ యాత్రతో వచ్చిందని స్థానిక నాయకుల్లో స్పష్టమైన అభిప్రాయం. అం దుకు అన్ని విధాలా సమర్థుడు బండి సంజయ్ మాత్రమేనన్నది వారిలో వ్యక్తమవుతున్న ఏకాభి ప్రాయం. ఇదిలావుండగా పార్టీ అధిష్టానం ప్రస్తుతం బండి సంజయ్‌ను కేంద్ర మంత్రి పదవితో పాటు, నేషనల్ జనరల్ సెక్రటరీగా కూడా కొనసాగిస్తూ రాష్ట్ర రాజకీయాలపై ఆయన ప్రభావం కొనసాగేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. ప్రస్తుతం ఆయన హైకమాండ్ ఆదేశాల మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావుకు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాల్సిన విషయం మరోటుంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గతంలో కంటే పార్టీ 14% అధికంగా ఓట్లు సంపాదించినా కేవలం ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లోనే గెలవగలిగింది. అదే వీధి పోరాటాలు సమర్థవంతంగా చేయగల బండి సంజయ్ ఉన్నట్లయితే పార్టీ ఎదుగుదల మరో తీరులో వుండేదని వివిధ స్థాయిల్లోని నాయకుల విస్పష్ట అభిప్రాయం.

అధిష్టానం కూడా బండి సంజయ్‌ను తొలగించడంలో ఒక కారణముంది. అప్పట్లో బండి వర్సెస్‌ఈటెల వర్సెస్ ధర్మపురి అరవింద్ క్యాంపుల మధ్య కలహాల కాపురం కొనసాగుతున్న నేపథ్యం లో ఈ పోరాటాన్ని తటస్థీకరించే ప్రక్రియలో భాగంగా జి.కిషన్‌రెడ్డికి పార్టీ రాష్ట్ర పగ్గాలను అప్పగించింది. ఇందుకూ ఒక కారణముంది. "ప్రస్తుత పరిస్థితుల్లో బండి సంజయ్ వంటి దూకుడు కలిగిన నాయకుడివల్ల పార్టీ నష్టపోతున్నది. ఎందుకంటే ఆయన దూకుడు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల ప్రజలు ఉదారవాద నాయకుడిని మాత్రమే అంగీకరిస్తారు" అంటూ కొందరు నాయ కులు హైకమాండ్‌కు నూరిపోయడం కూడా కిషన్‌రెడ్డి నియామకానికి కారణమని చెబుతారు. ఈ తప్పుడు నివేదనతో కేంద్ర నాయకత్వం తక్షణమే స్పందించి, బండి సంజయ్‌ను అధ్యక్ష పదవినుంచి తప్పించినా, ఆయన నాయకత్వ విలువ తెలుసు కనుక నేషనల్ జనరల్ సెక్రటరీగా ప్రమోట్ చేసి, సహాయ మంత్రి పదవిని కట్టబెట్టింది.

2018 నుంచి గమనిస్తే రాష్ట్రంలో బీజేపీ ఒక క్రమానుగత వృద్ధిని నమోదు చేస్తూ రావడం గమనార్హం. ఉదాహరణకు 2018 అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో పార్టీ ఓట్‌షేర్ 7.1% వుండగా 2023 అసెంబ్లీ ఎన్నికల నాటికి దాదాపు రెట్టింపు అంటే 13.9%కు పెరగడం గమనార్హం. ఇదే సమయంలో అసెంబ్లీలో ఒక్క స్థానం నుంచి ఏకంగా ఎనిమిది సీట్లకు ఎగబాకింది. ఇక 2024 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలో మొత్తం 17 ఎంపీ స్థానాల్లో 8 సీట్లను గెలుచుకుంది. 2019 నాటి లోక్‌సభ ఎన్నికల ఓట్‌షేర్ 19.5% వుండగా 2024 నాటికి దాదాపు రెట్టింపు 35.1%కు పెరిగింది. రెండు ఎన్నికల మధ్య ఇంతటి పురోగతిని కనబరచిన పార్టీ 2026 స్థానిక ఎన్నికల్లో కేవలం 14% ఓట్లను సాధించి దారుణ పనితీరును ప్రదర్శించింది. అంటే గత లోక్‌సభ ఎన్నిక లతో పోలిస్తే 21% ఓట్లను కోల్పోయింది. 2020 స్థానిక ఎన్నికల్లో సుమారు 13% ఓట్లతో 330 వార్డుల్లో గెలుపొందిన పార్టీ ప్రస్తుతం14% ఓట్లతో 336 వార్డుల్లో గెలవడం గమనార్హం. అంటే 2024 నాటి ఎదుగుదల కొనసాగివున్నట్లయితే ఈ ఎన్నికల్లో ఇంతకు రెట్టింపునకు పైగా వార్డులు గెలుచుకొని వుండేదన్నది అక్షరసత్యం. బండి సంజయ్ దూకుడు వున్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమయ్యేదనేది కూడా పై విశ్లేషణను బట్టి చూస్తే అర్థమవుతుంది.

రేవంత్ దూకుడుకు కౌంటర్‌గా బండి సంజయ్ వ్యవహరించగలిగేవారని ఫలితంగా ఈ మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ పాలనకు ఒక రెఫరెండంగా మార్చేసి, 70 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ విజయాన్ని సమర్థవంతంగా నిరోధించగలిగేవారన్నది పార్టీలో అంతర్గతంగా వ్యక్తమవుతున్న అభి ప్రాయం. అంతేకాదు బండి సంజయ్ కాంగ్రెస్ పలుకుబడిని బాగా తగ్గించగలిగేవారన్నది ఒక విశ్లేషణ. ఇక్కడ ఆయనకు ప్రతికూలతలు కూడా వున్నాయన్నది మరో వర్గం వాదన. ముఖ్యంగాఈటెల రాజేందర్ వర్గం తమకు పలుకుబడి వున్న ప్రాంతాల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసి,బండి సంజయ్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించడం ద్వారా ఆత్మహత్యా సదృశ రాజకీయాలకు కారణమయ్యేది. ఇక రెండవది బండి సంజయ్ దూకుడుగా హిందూత్వను ముందుకు తీసుకెళుతున్న నేపథ్యంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఏఐఎంఐఎంలు ఏకమై బీజేపీని ఒక బూచిగా చూపించే ప్రయత్నం చేసేవన్నది ఈ వర్గం వాదన. ఈవిధంగా హిందూత్వను ముందుకు తీసుకెళితే, మతతత్వాన్ని ప్రోత్సహించినట్లవుతుందని పార్టీలో అంతర్గతంగా ఈటెల రాజేందర్ వంటి నాయకులు, వాదిస్తున్నారు కూడా! ఈ రెండు వాదనల్లో దేని బలం దానిదే, దేని బలహీనత దానిదే. కానీ అందరూ ఒక్క విషయంలో మాత్రం ఏమాత్రం విభేదించరు. అదే రేవంత్ రెడ్డి అనుసరిస్తు న్న వీధిపోరాట శైలికి బండి సంజయ్ శైలి ఎంతమాత్రం తీసిపోదు. తెలంగాణ అభివృద్ధి, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటాయింపు విషయంలో ఆయన ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని నేరుగా ఛాలెంజ్ చేయడం విపక్ష నేతల్లో ఆయన్ను ముందు నిలిపింది. తనను తాను బీసీ నేతగా చెప్పు కోవడమే కాదు, దమ్ముంటే బీసీ నేతలను ముందుకు తీసుకురావాలని కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల కు నేరుగా సవాలు చేసిన ఘనత కూడా ఆయనదే! బీజేపీ గెలిస్తే బీసీ నాయకుడిని (57% బీసీలు)ముఖ్యమంత్రిని చేస్తుందని ప్రకటించి కాంగ్రెస్, బీఆర్ఎస్‌లను ఇరుకున పెట్టారు. ఈ అంశాల ను పరిశీలిస్తే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్‌ను ఢీ అంటే ఢీ అని ఎదురు నిలవాలంటే బండి సంజయ్‌కి మాత్రమే సాధ్యమన్న అభిప్రాయం మెజారిటీ నాయకుల్లో వ్యక్తమవుతోంది. ఇప్పటి కే ఆయన ఉత్తర తెలంగాణ జిల్లాలైన కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలను పార్టీకి పవర్ హౌజ్‌లుగా మార్చేశారు. దక్షిణ, గ్రామీణ తెలంగాణలో పార్టీ ఇంకా బలహీనంగా వుంది. ఈ ప్రాంతాల్లోని 43 మున్సిపాలిటీల్లో పార్టీ ఇంకా ఖాతా తెరవలేదు. ఈ ప్రాంతాల్లో బీఆర్ఎస్ ఓట్ షేర్ 28.7%. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పడిన చాలా ఓట్లు ఇప్పుడు బీఆర్ఎస్ ఖాతాలో పడటమే ఈ పుంజుకోవడానికి కారణం! ఇప్పుడు బండిసంజయ్ నాయకత్వంలో బీజేపీపట్టణ కార్పొరేషన్లలో చాలా వరకు బీఆర్ఎస్‌ను వెనక్కి నెట్టేసి రెండోస్థానానికి చేరుకుంది. అయితే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మున్సిపల్ ప్రాంతాల్లో ఇంకా బీఆర్ఎస్ తన బలాన్ని కొనసాగిస్తూ రెండో స్థానంలో వుండటం గమనార్హం. ఈ గ్యాప్‌ను పూడ్చే సామర్థ్యం కేవలం బండి సంజయ్‌కు మాత్రమే వున్నదనడంలో ఎంతమాత్రం సందేహం లేదు.






# తిరుపతి లడ్డు రాజకీయానికి స్వస్తి పలకాలి

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

- తిరుమలలో అత్యాధునిక ల్యాబ్ ఏర్పాటు
- మరింత కఠినంగా నెయ్యి సేకరణ నిబంధనలు
- కర్ణాటక పాల సమాఖ్యకే తిరిగి నెయ్యి సరఫరా అప్పగింత
- ఒక్క దేవాలయ సమస్యను సాగదీస్తే ఓట్లు రాలతాయా?
- రాజకీయం బూమరాంగ్ అయితే నిండా మునగడం ఖాయం
- అతి రాజకీయాలు అనర్థ దాయకం
- రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టాలి

## సీబీఐ -సిట్ ఛార్జ్‌షీట్ దాఖలు చేసినతర్వాత కూడా ఇది అవసరమా?

### లడ్డూపై అనవసర పిటిషన్లు దాఖలు చేయొద్దన్న సుప్రీం కోర్టు

### జంతు కొవ్వు లేదని సీబీఐ తేల్చిన తర్వాత కూడా ఇంకా రాజకీయమంటే ఏలా?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వేరే అంశమే లేనట్టు తిరుపతి లడ్డూ చుట్టూనే ఇవి తిరుగుతుండటం విచిత్రమనిపిస్తోంది. ముఖ్యంగా హిందువుల మనోభావాలను కేవలం హిందూ నాయకులే దెబ్బ తీసేలా వ్యవహరిస్తుండటం బాధాకరంగా పరిణమిస్తోంది. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆనందంతో తన్మయత్వంలో మునిగిపోతారు. తిరుమ ల అంటేనే ఒక విధమైన అలౌకిక ఆనందం కలుగుతుంది. ఇన్ని వందల సంవత్సరాల కాలం లో ఎన్నో పరిణామాలు జరిగినా చిద్విలాసంగా శ్రీవేంకటేశ్వరుడు కలియుగ ధర్మాన్ని వీక్షిస్తూ దుష్టులను శిక్షిస్తూ సద్వర్తనులను కాపాడుతూ అందరికీ ఇలవేల్పుగా వెలుగుతున్నారు. అటువంటి స్వామివారి ఆలయాన్ని కూడా రాజకీయాల్లోకి లాగి రచ్చరచ్చ చేస్తూ, స్వప్రయోజనాలు కాపాడుకునే కుచ్చిత వ్యవహారశైలి ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కొనసాగుతోంది. రాజకీయ ఆధిపత్య వైకుంఠపాళిలో భక్తులు అతిపవిత్రమైన స్వామివారి ప్రసాదంగా భావించే లడ్డూను బజార్లో కి లాగి యదేచ్ఛగా దాని నాణ్యతను, దానిపై భక్తులకున్న అచంచల నమ్మకాన్ని, భక్తి ప్రపత్తులను సమూలంగా దెబ్బదీసే ఈ హనన రాజకీయాలు హిందువుల హృదయాలను శూలాలుగా తొలిచేస్తున్నాయి. రాజకీయాలు చేయడం సహజమే కానీ, మరీ ఇంతటి నీచంగా భక్తుల మనోభా వాలను దెబ్బతీసే విధంగా అవి దిగజారిపోవడం ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఒక ఆట లో క్రీడాకారుల సామర్థ్యంపై విజయావకాశాలుంటాయి. కొన్ని సందర్భాల్లో చిన్న పొరపాట్లు టీమ్ ఓటమికి కారణమవుతుండటం కూడా మనకు తెలుసు. అదేవిధంగా రాజకీయాల్లో కూడా గెలుపోటములు సహజం. నాయకుడి పనితీరును బట్టే ప్రజలు ఓట్లేస్తారు తప్ప, అసమర్థ నాయకుడిని ఏరికోరి ఏ ఓటరు తన నెత్తిన పెట్టుకోవడానికి ముందుకు రాడు. ఈ నేపథ్యంలో అధికారం లో ఎవరు వున్నా, తమ పనితనాన్ని చూపి ప్రజల మనసును గెలుచుకోవాలి తప్ప, వారి సెంటిమెంట్‌ను బలంగా దెబ్బకొట్టి ఓటర్లను తనకు అనుకూలంగా మలచుకోవాలనుకోవడం అత్యంత దారుణ రాజకీయమని చెప్పక తప్పదు.

ప్రజాప్రతినిధులు ఈ లడ్డూ విషయమై బహిరంగ వ్యాఖ్యలు చేయకుండా అడ్డుకోవాలంటూ దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేయడం తాజా పరిణామం. ఈ సందర్భంగా కోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం గమనార్హం. లడ్డూలో ఏముందో తమకు తెలుసంటూ వాదించిన పిటిషనర్లపై కోర్టు అసహనం వ్యక్తం చేయడమే కాదు, "మీరేమైనా నిపుణులా? మీకు తెలిసిన సమాచారం నేరుగా సీబీఐకి ఇవ్వండి. కోర్టులో పిటిషన్లు వేయకండి" అంటూ చురకలు అంటించింది. ఇదే సమయంలో ఈ కేసుపై క్రిమినల్ విచారణ, దినేష్ కుమార్ కమిటీ నిర్వహించే పాలనాపరమైన వి చారణ కొనసాగవచ్చని స్పష్టం చేసింది. గతంలో ఈ లడ్డూ కేసులో విచారణ జరిపిన సీబీఐ సిట్ ఇందులో జంతు కొవ్వు కలవలేదని స్పష్టం చేసింది. కాకపోతే పామాయిల్ వంటి వెజిటబుల్ ఆయిల్స్ కల్తీ జరిగిందని పేర్కొంటూ 36 మందిని దోషులుగా గుర్తించింది. వీరిలో టీటీడీ ఉద్యోగులు, డైరీ యజమానులు వున్నారు. వీరిపై నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జ్‌షీట్ కూడా దాఖలు చేసింది. ఈవిధంగా కేసు ఒక కొలిక్కి వ చ్చిన తర్వాత కూడా దీన్ని పట్టుకొని వేలాడుతూ, ఓట్ల రాజకీయాన్ని చేయడం రాజకీయ నాయకులకు ఎంతమాత్రం సమంజసం కాదు. నిజానికి లడ్డూ వివాదంపై క్రిమినల్ సీబీఐ–సిట్ నిర్వహించిన క్రిమినల్ విచారణ ముగిసిపోయింది. జంతుకొవ్వు కలవలేదని తేలడంతో నెయ్యి సేకరణలో వైఫల్యం, ఆర్థిక అవకతవకల పై సీబీఐ విచారణలో దృష్టి కేంద్రీకరించింది. నిజానికి ల డ్డూలో జంతువుల కొవ్వును కలుపుతున్నారని, ఇది వైఎస్సార్‌సీపీ హయాం నుంచే మొదలైందని చంద్రబాబు 2024లో ఆరోపించిన దగ్గరినించి వివాదం మొదలైంది. తర్వాత నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్‌డీడీబీ) జరిపిన విచారణలో, టీటీడీ తిరస్కరించిన నెయ్యిలో ఇతర కొవ్వు పదార్థాలు న్నాయని సూచించడంతో వివాదం ముదిరింది. టీటీడీ ఇందుకు ప్రక్షాళనగా ఏకంగాశాంతి హోమం వంటివి నిర్వహించింది. తర్వాత సుప్రీంకోర్టు నియమించిన సీబీఐ–సిట్ విచారణలో పామాయిల్, పామోలిన్, రసాయన పదార్థాలున్నాయని తేలింది తప్ప జంతు కొవ్వు కలవలేదని స్పష్టం చేసింది. దీంతో ఈ వివాదం జంతుకొవ్వు అన్న అంశం నుంచి రూ. 234.5కోట్ల ఆర్థిక అవకతవకల కిందికి మారిపోయింది. ఇందులో టీటీడీ అధికార్లు, డైరీ సరఫరా దా ర్ల పాత్ర వైపునకు విచారణ మళ్లింది. సుమారు 68లక్షల కిలోల తక్కువ ప్రమాణాల నెయ్యిని సరఫరా చేసిందన్న ఆరోపణలపై ఉత్తరాఖండ్‌కు చెందిన భోలేబాబా ఆర్గానిక్ డైరీ డైరెక్టర్లు, టీటీడీ అధికార్లతో కలిపి 36మందిపై సిట్ చార్జ్‌షీటు దాఖలు చేసింది. ఈ స్కామ్‌కు సంబంధించి ఈమధ్యనే ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ 'ప్రివెంటివ్ ఆఫ్ మనీలాండరింగ్ యాక్ట్' కింద కేసు నమో దు చేయడం గమనార్హం.

ఈ పరిణామాల తర్వాత తిరుమలలో రూ. 25కోట్ల వ్యయంతో అత్యాధునిక 'ఫుడ్ టెస్టింగ్ ల్యాబ్'ను ఏర్పాటు చేశారు. టీటీడీకి సరఫరా చేసే నెయ్యి తగిన ప్రమాణాలతో వున్నదీ లేనిదీ ఈ ల్యాబ్‌లో క్షుణ్ణంగా తనిఖీ చేస్తారు. టీటీడీ ఒక 'సెన్సరీ ప్యానల్'ను ఏర్పాటు చేసింది. ఈ ప్యానల్ లడ్డూ సువాసనను, రుచిని పరీక్షిస్తుంది. దీనికి తోడు నెయ్యి సేకరణ నిబంధనలను మరింత కఠినతరం చేశారు. టీటీడీ ఇప్పుడు మళ్లీ నెయ్యి సరఫరా బాధ్యతను తిరిగి 'కర్ణాటక పాల సమాఖ్య'కు (నందిని ఫీ) అప్పగించింది. ఇన్ని చర్యలు తీసుకున్న తర్వాత, మరోవైపు సీబీఐ–సిట్ చార్జ్‌షీటు దాఖలు చేసిన తర్వాత కూడా ఇంకా 'జంతుకొవ్వు' భజన చేయడం తుచ్ఛరాజకీయం తప్ప మరోటి కాదు. సుప్రీంకోర్టు ధర్మా సనం, "మీరు నిపుణులా?" అని ప్రశ్నించడం కీలకం. ఈవిధంగా ఆరోపించేవారు తగిన ఆధారాలతో సీబీఐకి సమాచారం అందించవచ్చునని స్పష్టం చేసి, కేసును ముగించడం, న్యాయపరంగా దీనికి ముగింపు పలికినట్లయింది. ప్రభుత్వం నాలుగు కోట్లమంది తెలుగు ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తోంది. కేవలం ఒక దేవాలయంలో ఎదురైన సమస్యను అదికూడా పరిష్కరించిన త ర్వాత కూడా రాష్ట్రంలో మరే సమస్య లేనట్టు దాన్నే పట్టుకు వేలాడుతూ రాజకీయం చేయాలను కోవడం సమర్థనీయం కాదు. అధికారంలో వున్న పార్టీలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు చేసే డైవర్షన్ రాజకీయాలు తప్ప మరోటి కాదనుకోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికార, విపక్ష పార్టీలు బాధ్యతాయుత రాజకీయాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేలా చూడాలి తప్ప, చిన్న సమస్యను పట్టుకొని వేలాడుతూ కాలయాపన చేయడం తగదు.

ధార్మికతకు, సనాతనధర్మ పరిరక్షణకు కేంద్రంగా తిరుమల తిరుపతి దేవస్థానం హిందువులకు అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం. ఎన్ని ఆరోపణలు వచ్చినా హిందువుల్లో వున్న సహనశీలత, శ్రీవారిపై వున్న అనన్యమైన భక్తి ప్రేమల వల్ల టీటీడీ ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత వైభవోపేతమైన దేవస్థానంగా పరిగణించబడుతోంది. అంతటి ఆదాయం కలిగి, ప్రపంచ వ్యాప్తంగా భక్తులను, విరాళాలను ఆకర్షిస్తున్న ప్రముఖ ధార్మిక కేంద్రమైన తిరుమలను అపవిత్రం చేయడానికి, ప్రాభవాన్ని దెబ్బతీయడానికి ఎన్నోశక్తులు ప్రయత్నిస్తూనే వుంటాయి. కానీ దివ్యమైన శ్రీవారి క రుణా వీక్షణాలు ఆయన భక్తులను ఎప్పుడూ కాపాడుతూనే వుంటాయి. అటువంటి పెద్దాయనతో పెట్టు కున్నవారు, భక్తులను దోచుకోవడమే కాకుండా, పవిత్రక్షేత్రంలో అక్రమాలకు పాల్పడిన వారు భయంకరమైన కష్టనష్టాలకు గురైన సంఘటనలు ఎన్నో. చేసిన పాపాన్ని బట్టి కష్టాలభా రం అను భవిస్తున్నవారి ఉదంతాలను తిరుమలలోని స్థానికులు చెబుతున్నప్పుడు వింటే స్వామి వారి మహత్యం స్పష్టంగా తెలుస్తుంది. దీన్ని అర్థం చేసుకున్నవారు భక్తినే నమ్ముకుంటారు. అక్రమాలకు పాల్పడేవారిని భగవంతుడైనా క్షమిస్తాడేమో కాని, కర్మ మాత్రం వదిలిపెట్టదు. ఇది చాలా కఠినమైంది. అంతకుదగ్గ ఫలితాన్ని ఇవ్వక మానదు. ఈ సత్యం తెలిసినవాడు వత్తిలా వెలుగుతాడు, తెలియనివాడు బూడిదైపోతాడు.




# అసెంబ్లీలో ప్రధాన సమస్యలే అజెండా కావాలి!

- సమస్యలపై చర్చే అసెంబ్లీ లక్ష్యం కావాలి
- ప్రజల గోడు వినిపించాలే గానీ రాజకీయ గోల కాదు
- బడ్జెట్ సమావేశాలు... ప్రజా సమస్యలకు పరిష్కారం దొరుకుతుందా?
- ప్రజా సమస్యలపై చర్చించండి... మాటల యుద్ధం వద్దు!
- అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యల పరిష్కారం కావాలి
- బడ్జెట్ సమావేశాలు... సమస్యలపై నిజమైన చర్చ ఎప్పుడూ?
- ప్రజల కోసం అసెంబ్లీ... రాజకీయాల కోసం కాదు
- మాటల యుద్ధం కాదు... ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ కావాలి
- మూసీ నుంచి వెలుగమట్ల వరకు... సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం
- బడ్జెట్ సమావేశాలు: సమస్యలపై స్పష్టత ఇవ్వాల్సిన సర్కార్
- ట్రిలియన్ ఎకానమీ మాటల కంటే ప్రజల సమస్యలే ముఖ్యం
- ప్రజల కోసం అసెంబ్లీ పనిచేయాలి... రాజకీయాల కోసం కాదు
- మూసీ ప్రక్షాళన -పారదర్శకతతోనే ముందుకు!

- బడ్జెట్ సమావేశాల్లో ప్రజా సమస్యలపై సమగ్ర చర్చ అవసరం
- మూసీ ప్రక్షాళన, వెలుగమట్ల ఘటనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి
- పారదర్శకతతో నిర్ణయాలు తీసుకుంటేనే ప్రజల్లో నమ్మకం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 16న సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రజా సమస్యల పరిష్కారానికి వేదిక కావాలి అనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికార–విపక్షాల మధ్య మాటల యుద్ధానికి అసెంబ్లీ వేదిక కాకూడదని ప్రజాస్వామ్య వర్గాలు సూచిస్తున్నాయి.

తెలంగాణ ఏర్పడి దాదాపు 12 సంవత్సరాలు పూర్తవుతున్నా, అనేక సమస్యలు ఇప్పటికీ అలాగే కొనసాగుతున్నాయి. నాయకులు బాగుపడుతున్నారే తప్ప ప్రజల పరిస్థితిలో పెద్దగా మార్పు లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కూడా ఆందోళనకరంగా మారిందని నిపుణులు చెబుతున్నారు. జీతాల చెల్లింపులకు కూడా నిధుల కొరత ఏర్పడుతుండగా, ఉన్న నిధులు అప్పుల వడ్డీలకే సరిపోతున్నాయని అంటున్నారు. ట్రిలియన్ ఎకానమీ వంటి లక్ష్యాలపై మాట్లాడేముందు అప్పులను నియంత్రించడం, దుబారా ఖర్చులను తగ్గించడం, ఉచిత పథకాలపై సమీక్ష చేయడం అవసరం అని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**వెలుగమట్ల ఘటనపై సమాధానం చెప్పాలి**

ఖమ్మం జిల్లా వెలుగమట్లలో పేదల ఇళ్లను కూల్చివేసిన ఘటన తీవ్ర చర్చకు దారి తీసింది. పేదలను రోడ్డున పడేసిన ఈ ఘటనపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని స్థానికులు అంటున్నారు. సుమారు 300 మందికి మాత్రమే పట్టాలు ఇచ్చి ప్రభుత్వం చేతులు దులిపేసుకుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇళ్లున్న వారందరితో ముందుగా చర్చించి ఉంటే ఈ సమస్య తలెత్తేది కాదని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి ఇప్పటివరకు దీనిపై స్పందించకపోవడం కూడా విమర్శలకు దారి తీసింది.

**మూసీ ప్రక్షాళనపై పారదర్శకత అవసరం**

ప్రభుత్వం ప్రధాన అజెండాగా మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టు ముందుకు తెచ్చింది. మూసీని శుభ్రపరచడం, అక్రమ నిర్మాణాలను తొలగించడం అవసరమే అయినా ఈ ప్రక్రియలో పారదర్శకత ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

గతంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పారదర్శకత లేకపోవడం వల్ల భారీ వ్యయం జరిగిందని విమర్శలు వచ్చాయి. అలాంటి పరిస్థితి మళ్లీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రణాళిక ప్రకారం బాపూఘాట్ నుంచి గౌరెల్లి వరకు సుమారు 200 మీటర్ల వెడల్పుతో నది విస్తరణ, రెండు వైపులా హోటళ్లు, రెస్టారెంట్లు, వినోద కేంద్రాలు, నైట్ మార్కెట్లు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు తెలుస్తోంది. లండన్, పారిస్, సింగపూర్, దుబాయ్ వంటి నగరాల రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులను ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

**బాధితులకు ప్రత్యామ్నాయాలు చూపాలి**

మూసీ ప్రక్షాళనలో భాగంగా అక్కడ నివసిస్తున్న పేదలు, ఆక్రమణదారులను తరలించే పరిస్థితి ఏర్పడితే వారికి ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వాలని ప్రజాసంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ప్రభుత్వ గెజిట్ ప్రకారం ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 3 వేల ఎకరాలు సేకరించి 10,017 ఇళ్లను కూల్చివేయాల్సి ఉంటుందని వెల్లడైంది. ముందుగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించి కొత్త ఇళ్లు కట్టివ్వాలని నిపుణులు సూచిస్తున్నారు.

**బఫర్ జోన్ వివాదం**

మూసీ బఫర్ జోన్ పరిధిలో ఉన్న కొన్ని భవనాలను అక్రమమని ప్రభుత్వం ప్రకటించగా, అదే ప్రాంతంలో భారీ నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించడం వివాదానికి దారి తీసింది.

నిపుణులు దీనిపై ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. నార్సింగ్ ప్రాంతంలో మూసీ పరిధిలోనే నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ వాటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి.

ఈ అంశాలన్నింటిపై ప్రభుత్వం అసెంబ్లీలో సమగ్రంగా చర్చించి ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

# తెలంగాణలో టెన్త్ పరీక్షలు ప్రారంభం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో పదో తరగతి వార్షిక పరీక్షలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగనున్నాయి. విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అనుమతి ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు ఏప్రిల్ 16 వరకు కొనసాగనున్నాయి.

పరీక్షల నిర్వహణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 2,676 కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 1,582 ప్రభుత్వ, 1,094 ప్రైవేట్ విద్యాసంస్థలు ఉన్నాయి. ఈసారి మొత్తం 5,17,727 మంది రెగ్యులర్ విద్యార్థులు, గతంలో ఫెయిలైన 10,512 మంది పరీక్షలకు హాజరవుతున్నారు. ప్రైవేట్ పాఠశాలల నుంచి అత్యధికంగా 2,50,015 మంది విద్యార్థులు ఉండగా, ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, సంక్షేమ గురుకులాల నుంచి 60,139 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.

విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నవీన్ నికోలస్ తెలిపారు. పరీక్షలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను కూడా కేంద్రాల్లోకి అనుమతిస్తామని అధికారులు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణ కోసం రాష్ట్రవ్యాప్తంగా 144 ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. విద్యార్థులు పాఠశాల గుర్తింపు లేకుండా సాధారణ దుస్తుల్లోనే పరీక్షలకు రావాలని అధికారులు సూచించారు.

## ఒక్క అభ్యర్థి కోసం ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రం



నాగర్‌కర్నూలు:
నాగర్‌కర్నూలు జిల్లాలో విచిత్ర సంఘటన చోటుచేసుకుంది. ఒక్క విద్యార్థి కోసం ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ఆ విద్యార్థి మాత్రం పరీక్షకు హాజరుకాలేదు.

బ్రిడ్జి కోర్సుకు సంబంధించిన జనరల్ మ్యాథమేటిక్స్ పరీక్షకు వరుణ్ సందేశ్ అనే విద్యార్థి ఒక్కడే దరఖాస్తు చేసుకున్నాడు. దీనితో అధికారులు ప్రత్యేకంగా పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పరీక్ష నిర్వహణకు ఒక ఇన్విజిలేటర్, సూపరింటెండెంట్‌ను నియమించడంతో పాటు పోలీసు బందోబస్తును కూడా ఏర్పాటు చేశారు. అయితే పరీక్ష సమయానికి ఆ విద్యార్థి హాజరుకాకపోవడంతో కేంద్రం ఖాళీగానే మిగిలిపోయింది. ఒక్క విద్యార్థి కోసం చేసిన ఏర్పాట్లు వృథా కావడంతో అధికారులు ఆశ్చర్యానికి గురయ్యారు.

## ఇంట్లో తండ్రి మృతదేహం... పరీక్ష హాల్లో విద్యార్థి

మెదక్, నేటిధాత్రి:
జిల్లాలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. తండ్రి రోడ్డు ప్రమాదంలో మరణించినా, ఆ బాధను దిగమింగుకుని ఒక విద్యార్థి పదో తరగతి పరీక్షకు హాజరయ్యాడు. శివ్వంపేట మండలం పాంబండ గ్రామానికి చెందిన కుమ్మరి నాగరాజు (45) అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం ఆయన అంత్యక్రియలు జరగాల్సి ఉంది. అయినప్పటికీ తన భవిష్యత్తు కోసం నాగరాజు కుమారుడు ధనుశ్ పరీక్షకు హాజరయ్యాడు. ఇంటి వద్ద తండ్రి అంత్యక్రియల ఏర్పాట్లు జరుగుతుండగా, తండ్రి కలలను నిజం చేయాలనే పట్టుదలతో ధనుశ్ పరీక్షా కేంద్రానికి వచ్చాడు. ఈ ఘటన స్థానికులను కలిచివేసింది.

## తండ్రి మరణించినా పరీక్షకు హాజరైన విద్యార్థి

యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
యాదాద్రి భువనగిరి జిల్లాలో తండ్రి మరణించిన బాధలోనూ ఓ విద్యార్థి పదో తరగతి పరీక్షకు హాజరైన ఘటన అందర్నీ కంటతడి పెట్టించింది. మోత్కూర్ పట్టణానికి చెందిన హర్షవర్ధన్ సెయింట్ ఆన్స్ పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అతని తండ్రి కూరెళ్ల ఎల్లయ్య ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తూ శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. అయినప్పటికీ తండ్రి చెప్పిన చదువు విలువను గుర్తు చేసుకుంటూ హర్షవర్ధన్ పరీక్షకు హాజరయ్యాడు.

పరీక్ష పూర్తయ్యాక మధ్యాహ్నం తండ్రి అంత్యక్రియల్లో పాల్గొననున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. శోకసంద్రంలో ఉన్నప్పటికీ పరీక్షకు హాజరైన హర్షవర్ధన్‌ను చూసి ఉపాధ్యాయులు, స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు.

## ప్రేమ పేరుతో ఎయిడ్స్ రోగి వికృతి చేష్టలు

మేడ్చల్ మల్కాజ్‌గిరి, నేటిధాత్రి:
మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా పోచారం ప్రాంతంలో సమాజం తలదించుకునే ఘటన చోటుచేసుకుంది. తనను పెళ్లి చేసుకోవడం లేదనే కోపంతో ఓ యువకుడు, యువతికి ప్రాణాంతకమైన (ఎయిడ్స్) సోకిన రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఎక్కించాడు. రాజు వెడ్స్ రాంబాయి సినిమా తరహాలో జరిగిన ఈ పైశాచిక ఘటన ఇప్పుడు తెలంగాణ వ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిందితుడు మనోహర్, బాధితురాలిని కొంతకాలంగా పెళ్లి చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నాడు. మనోహర్‌కు (ఎయిడ్స్) పాజిటివ్ ఉందని తెలియడంతో ఆ యువతి అతడితో పెళ్లికి నిరాకరించింది. తన ప్రాణాలను పణంగాపెట్టి పెళ్లి చేసుకోలేనని స్పష్టం చేసింది. తన వ్యాధి గురించి తెలిసి పెళ్లికి నో చెప్పిందనే కోపంతో మనోహర్ ఉన్మాదిలా ప్రవర్తించాడు. 'నేను ఎలాగూ చనిపోతాను.. నువ్వు కూడా నాతోనే రావాలి' అనే వికృత ఆలోచనతో, తన రక్తాన్ని లేదా ఎయిడ్స్ వ్యాధిగ్రస్థుల రక్తాన్ని ఇంజక్షన్ ద్వారా ఆ యువతి శరీరంలోకి ఎక్కించాడు.

బాధితురాలి ఫిర్యాదుతో ఘట్‌కేసర్ పోలీసులు వెంటనే స్పందించారు. మనోహర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ రక్తాన్ని అతను ఎక్కడి నుంచి సేకరించాడు? దీని వెనుక ఇంకెవరైనా ఉన్నారా? అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. బాధితురాలిని వెంటనే ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్స అందించేలా చర్యలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రేమ పేరుతో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు ప్రయోగించాలని స్థానికులు డిమాండ్ చేశారు. బాధితురాలు త్వరగా కోలుకోవాలని స్థానికులు ఆకాంక్షించారు.

## మొజ్తాబా ఆచూకీ చెబితే 10 మిలియన్ డాలర్లు రివార్డు

వాషింగ్టన్, నేటిధాత్రి:
ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ ఆచూకీ తెలిపిన వారికి 10 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 92 కోట్లు) రివార్డు ప్రకటించింది అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్. 'రివార్డ్ ఫర్ జస్టిస్' కార్యక్రమం కింద ఈ బహుమతి ఇస్తామని ప్రకటించింది. ఈ ప్రోగ్రామ్ ద్వారా అంతర్జాతీయ నేరస్తులపై



సమాచారం అందించిన వారికి భారీ రివార్డులు ఇస్తుంటారు.

## అమెరికాలో వీసా మోసాలు – 11 మంది భారతీయుల అరెస్ట్

వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికాలో వీసా మోసాలకు పాల్పడినట్లు ఆరోపణలపై 11 మంది భారతీయులను ఎఫ్‌బీఐ అరెస్ట్ చేసింది. నకిలీ దోపిడీల ద్వారా 'యూ నాన్ ఇమిగ్రెంట్ వీసా' పొందేందుకు కుట్ర పన్నినట్లు అధికారులు తెలిపారు. నేరం రుజువైతే మూడేళ్ల జైలు శిక్షతో పాటు 2.5 లక్షల డాలర్ల జరిమానా విధించే




అవకాశం ఉంది.

## ఇరాన్ దాడులతో దుబాయ్ అతలాకుతలం



దుబాయ్, నేటిధాత్రి:
పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల ప్రభావం దుబాయ్ నగరంపై పడింది. అనేక షాపింగ్ మాల్స్ మూతపడగా, పర్యాటక రంగం తీవ్రంగా దెబ్బతింది. విమాన సర్వీసులు రద్దు కావడంతో నగరం బోసిపోయినట్టు కనిపిస్తోంది.






# జర్నలిస్టుల పెన్షన్ పెంపు

## జర్నలిస్టుల సంక్షేమానికి స్టాలిన్ సర్కార్ కీలక ఆదేశాలు

‘నేటిధాత్రి” చెన్నై:
మార్చి 13, 2026న, తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ రాష్ట్రం లోని జర్నలిస్టుల నెలవారీ పెన్షన్‌ను గణనీయంగా పెంచుతూ ఆదేశాలు జారీ చేశారు.

పెన్షన్ పెంపు ముఖ్యాంశాలు

**జర్నలిస్టుల పెన్షన్ :** పదవీ విరమణ పొందిన జర్నలిస్టుల నెలవారీ పెన్షన్‌ను ?12,000 నుండి ?15,000కు పెంచారు.

**కుటుంబ పెన్షన్ :** మరణించిన జర్నలిస్టుల కుటుంబ సభ్యులకు (ఆధారపడిన వారికి) ఇచ్చే కుటుంబ పెన్షన్‌ను ?6,000 నుండి ?7,500కు పెంచారు.

**వైద్యబీమా :** గుర్తింపు కార్డులు (Accredited Identity Cards) కలిగిన జర్నలిస్టులందరినీ ‘ముఖ్యమంత్రి సమగ్ర వైద్య బీమా పథకం’ పరిధిలోకి తీసుకురావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**గృహవసతి :** కొత్తగా ఏర్పాటు చేసిన ఒక సహకార గృహ నిర్మాణ సంఘం ద్వారా, చెంగల్పట్టు జిల్లాలో జర్నలిస్టులకు ఇంటి స్థలాలను కేటాయించేందుకు చర్యలు చేపడుతున్నారు.

సచివాలయంలో.. ముఖ్యమంత్రి మరియు చెన్నై ప్రెస్ క్లబ్ ప్రతినిధుల మధ్య జరిగిన సమావేశం అనంతరం ఈ నిర్ణయాలు తీసుకున్నారు.

# రిటైర్డ్ జర్నలిస్టులకు పింఛను సదుపాయం కల్పించాలి











చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524196, 9908658888

- స్వాతంత్ర్యోద్యమానికి, ఆధునిక జర్నలిజానికి మధ్య తరం ఇది
- సైద్ధాంతిక నిబద్ధతే సర్వంగా పనిచేసిన నిస్వార్థ జర్నలిస్టుల తరం ఇది
- నెమ్మదిగా పశ్చిమాద్రికి చేరుతున్న భానుడితో నడుస్తున్న తరం
- పేద, మధ్యతరగతి వారి సమస్యలతో ప్రభుత్వాన్ని మేల్కొల్పిన తరం
- పదునైన అక్షర చురకత్తులతో సామాజిక మార్పుకోసం పోరాటిన వైనం
- “తండ్రి”లా ప్రభుత్వ తప్పిదాలను ఎత్తి చూపిన తరం
- “బిడ్డలా” వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే




- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు “నేటిధాత్రి” దినపత్రిక విజ్ఞప్తి

**హైదరాబాద్, నేటిధాత్రి:**
స్వాతంత్ర్యోద్యమ కాలంలో తమ సర్వస్వం ఉద్యమం కోసం త్యాగం చేసిన వెలుగులోకి రాని మహానుభావులెందరో! అదేవిధంగా నాటి ఉద్యమానికి ఊపిరిగా నిలిచింది జర్నలిజమే! నాటి తొలితరం కాంగ్రెస్ నాయకుల్లో అత్యధికులు తమ రచనలు, వ్యాసాల ద్వారానే ప్రజల్లో చైతన్యాన్ని ఉద్దీప్తం చేయగలిగారు. కేవలం జర్నలిజం మాత్రమే నాటి 19వ శతాబ్దంలో సతీసహగమనాన్ని రూపుమాపడానికి, 20వ శతాబ్దంలో వితంతు పునర్వివాహాల వంటి సంస్కరణోద్యమాలకు మూల స్తంభంగా నిలిచింది, సమాజాన్ని గెలిపించింది. నాటి స్వాతంత్ర్యోద్యమ త్యాగాల ప్రేరణతో, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాతి కాలంనుంచి నేటి ఆధునిక జర్నలిజం పోకడలకు మధ్య “స్ఫూర్తిదాయక జర్నలిజాన్ని” నెరపి సమాజ హితానికి ఒక తరం జర్నలిస్టులు కృషిచేసారనేదానికంటే పో రాటం చేసారని చెప్పడమే సముచితం. “సిద్ధాంతమే” ఈ జర్నలిస్టుల పోరాటానికి స్ఫూర్తి. ఆకలే ఆయుధం, పేదల వెతలను వెలుగులోకి తెచ్చి వారి బతుకులను బాగుచేయడమే లక్ష్యంగా తమ అక్షరాలను చురకత్తులుగా మలచిన గొప్పతరం అది! దళితులు, స్త్రీలు, బలహీనులకోసం వివిధ పంథాలలో పోరాటం చేసి సామాజిక మార్పు అనే “అరుణోదయం కోసం” కృషిచేసిన ని స్వార్థ సైద్ధాంతిక నిబద్ధ జర్నలిజం నెరపిన జర్నలిస్టుల తరం, ఇప్పుడు తన ఒడిలోకి రమ్మని ఆ ప్యాయంగా పిలుస్తున్న “పశ్చిమాద్రి ఆరుణకాంతుల” వైపునకు నిశ్శబ్దంగా పయనిస్తోంది. ఆకలికి అన్నం, వేదనకు ఔషదం ఎట్లాగో... క్షుద్బాధను, వ్యాధుల బాధను, నిత్యజీవితంలో సర్వ సమస్యలకు “సిద్ధాంతమే” ఔషధంగా పనిచేసిన త్యాగమయ స్ఫూర్తిదాయక జర్నలిజం నెరపిన తరం ఇది.

కమ్యూనికేషన్ రంగంలో నేటి వేగం, నేటి సాంకేతికత నాడు లేవు. ఎలక్ట్రానిక్ మీడియా లేని కాలంలో కేవలం ప్రింట్ మీడియా మాత్రమే వుండేది. వార్తను సేకరించి కార్యాలయానికి పంపి అది ప్రచురితమైన తర్వాత, దానికి వచ్చిన సానుకూల స్పందన, సమస్యకు పరిష్కారం లభించిన సంతృప్తే ఎనలేని సంపదగా భావించిన తరం అది. అయితే అప్పటికీ ఇప్పటికీ వ్యవస్థలో కని పించే సారూప్య లక్షణం తమ రక్షణ కోసం పనిచేసే పోలీస్ స్టేషన్ గడప తొక్కడానికి నేటికీ సామాన్యులు భయపడే పరిస్థితి నెలకొనడం! ‘పి’ అంటే పొలైట్‌నెస్, ‘ఓ’ అంటే ఒబీడియన్సీ, ‘ఎల్’అంటే లాయల్టీ, ‘ఐ’ అంటే ఇంటిగ్రిటీ, ‘సి’ అంటే కర్టసీ, ‘ఈ’ అంటే ఎఫిసియన్సీ అనే నిర్వచనాన్ని అప్పట్లో కొన్ని పోలీస్‌స్టేషన్ల ముందు రాసి వుండేది. రాజకీయ నాయకులు, పలుకుబడి, సంపన్నుల అండ వున్నవారు మాత్రమే పోలీస్‌స్టేషన్ గడపతొక్కే పరిస్థితి నేటికీ కొనసాగుతోంది. విషయమేంటంటే పైన పేర్కొన్న నిర్వచనంలో ఏ ఒక్కటీ సరిగ్గా పాటించని పోలీసుల వద్దకు వెళ్ల డానికి జంకే జనానికి తమ సమస్యలు చెప్పుకోవడానికి అందుబాటులో






వుండేది “జర్నలిస్టు” మాత్రమే. ఒక సామాజిక సమస్యను లేదా సామాన్యులకు జరుగుతున్న అన్యాయాన్ని వెలుగులో కి తేగల ఒకే ఒక సాధకుడు జర్నలిస్టు. నేటి పరిస్థితి మాట ఎట్లా వున్నా నాటి జర్నలిస్టులు సామాన్యులకు, బలహీనులకు అండగా నిలిచి, తన పరిస్థితిని కూడా పట్టించుకోకుండా వారికి న్యాయం జరిగేవరకు పట్టువదలని విక్రమార్కుల మాదిరిగా పనిచేసిన వెలుగులోకి రాని జర్నలిస్టులుఎందరో! ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వుండే ఆధిపత్య ధోరణులను సమర్థవంతంగా ఎదిరించింది కూడా ఆ తరం జర్నలిస్టులే! అందుకనే అప్పట్లో పోలీసులకు, జర్నలిస్టులకు మధ్య “వైరభక్తి” కొనసాగేది.

సాధారణంగా మిగిలిన డాక్టర్లు, ఉపాధ్యాయులు, సైంటిస్టులు, వ్యాపారులు, ప్రొఫెసర్లు...ఈవి ధంగా రకరకాల వృత్తుల్లో పనిచేసినవారికి ఆర్థిక భద్రత వుండటం వల్ల వారి కుటుంబ సంక్షే మానికి ఎటువంటి ధోకా వుండదు. అందువల్ల వారిది ‘వృత్తిధర్మం’. కానీ జర్నలిస్టులు పాటించేది “సృష్టి ధర్మం”. అంటే సకల జీవులు తమ సంతానాన్ని నిస్వార్థంగా పెంచి, అవి స్వయంగా జీవించే స్థాయికి ఎదిగిన తర్వాత తమను వదలి వెళుతున్నప్పుడు తమ ధర్మాన్ని పాటించామన్న ఆనందంతో ఆనంద భాష్పాలు కారుస్తాయి. ఇదే సృష్టిధర్మం అంటే! నానా కష్టాలు పడుతున్న కుటుంబానికి తగిన న్యాయం చేయలేక పోతున్నాన్న తొలిచేస్తున్న బాధను “అక్షరాగ్నిగా” మలచి సమస్యల పరిష్కారం కోసం తాను “నాటిన (రాసిన)అక్షర విత్తనాలు” ప్రచురితమై పరిష్కారం రూపంలో ఫలించినప్పుడు కంటివెంట జలజల రాలిన “ఆనందాశృవులనే” తాగి దప్పిక తీర్చుకున్న స్ఫూర్తిదాయక, సైద్ధాంతిక నిబద్ధత కలిగిన తరం అది. ఇదే సృష్టి ధర్మం!! అటువంటి జర్నలిస్టుల జీవితానికి ఎటువంటి భద్రత లేదు. తగిన వేతనం, సామాజిక భద్రత లేదు. ఇంటికెళితే ని త్యావసరాలకు కూడావెతుక్కునే దుస్థితే. పిల్లల చదువుల, కుటుంబ పోషణకోసం తగిన ఆర్థిక దన్ను వుండేది కాదు. కానీ తాము నమ్ముకున్న సిద్ధాంతం, అక్షర నిబద్ధత వారిలో దైహిక జీవితం పై ఒక గొప్ప విశ్వాసాన్ని కలిగించి ముందుకు నడిపేవి. ఇప్పుడు ఆతరం క్రమంగా కనుమరుగైపోతున్నది. ఆరు దశకాల వయస్సు దాటి, గతంలో తాము సాధించిన విజయాల స్మృతుల ఆనందం ఇస్తున్న బలంతో మాత్రమే జీవిస్తున్న ఆ తరం జర్నలిస్టులను ఆదరించడం ప్రభుత్వం కర్త వ్యం.

తల్లిదండ్రులను సరిగ్గా చూడని సంతానం జీతంలో 10 నుంచి 15 శాతం కోత విధించి, ఆ తల్లిదండ్రులకు అందించాలని ఆలోచించే ప్రభుత్వం, తన బాధ్యతను ఎప్పటికప్పుడు గుర్తుచేసి, అన్నివర్గాల శ్రేయస్సు లక్ష్యంగా పనిచేసేందుకు ప్రభుత్వానికి ఆయా వర్గాల సమస్యలను తెలిపి, న్యాయంచేసేలా దిక్సూచిలా “తండ్రి బాధ్యతను” పోషించిన నాటి ‘వయోవృద్ధ జర్నలిస్టులకు’ నేటి ప్రభుత్వం “బిడ్డ” పాత్ర పోషించి ఆదుకోవడం కనీస బాధ్యత.

అటువంటి జర్నలిస్టుల సేవలను మరువకుండా, సామాజిక బాధ్యతగా సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 60 సంవత్సరాలు దాటిన జర్నలిస్టులకు **వివిధ రాష్ట్రాలు పింఛను రూపంలో నెలవారీగా కొంత మొత్తం చెల్లిస్తున్నాయి కూడా. ఉదాహరణకు అస్సాం (రూ.8వేలు), బిహార్ (రూ.15వేలు), హర్యానా (రూ.10వేలు), ఝార్ఖండ్ (రూ.7500), తమిళనాడు (రూ.12వేలు, జర్నలిస్టు మరణం తర్వాత భార్యకు నెలకు రూ.2వేలు), గోవా (రూ.7500), పుదుచ్చేరి (రూ.6వేలు) చొప్పున పింఛన్లు చెల్లిస్తున్నాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం “శ్రద్ధానిధి” లేదా “సమ్మాన్ నిధి” పేరుతో రిటైర్డ్ జర్నలిస్టులకు నెలకు రూ.20వేలు గౌరవవేతనంగా చెల్లిస్తోంది. అంతేకాదు 65 సంవత్స రాలు దాటిన జర్నలిస్టులు, వారి భార్యలకు హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తోంది. అరుణాచల్ ప్రదేశ్ జర్నలిస్టులు, తమకు గతంలో అమలు చేసిన పింఛను స్కీమ్‌ను తిరిగి అమల్లోకి తీ సుకురావాలని ప్ర భుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజస్థాన్, కేరళ, పంజాబ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు కూడా జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటున్నాయి.**

ఈ విధంగా ఆ యా ప్రభుత్వాలు రిటైర్డ్ జర్నలిస్టులకోసం పింఛను సదుపాయాన్ని కల్పిస్తూ, సంక్షేమా కార్యక్ర మాలను అమలు చేస్తుండగా ఒకప్పుడు జర్నలిస్టుగా పనిచేసి సాధకబాధకాలు తెలిసిన ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, సమాచార శాఖను నిర్వహిస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు తెలంగాణ జ ర్నలిస్టులకు పింఛను చెల్లించడానికి తగిన సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అన్ని వర్గాలకు సంక్షేమం ఒకవైపు అభివృద్ధి మరోవైపు లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి కొద్దిమంది రిటైర్డ్ జ ర్నలిస్టుల సంక్షేమం కోసం పింఛను సదుపాయం కల్పించడం అసలు భారమే కాదు. దీన్ని తన కనీస బాధ్యతగా గుర్తించాలి.

**ప్రభుత్వం ఏ వర్గాల అభ్యున్నతికోసం కృషిచేస్తున్నదో వారికోసమేఈ జర్నలిస్టులు కూడా పనిచేశారు. వారి కష్టాలు, కన్నీళ్లు, సమస్యలు ప్రభుత్వ దృష్టికి తెచ్చి “కొవ్వొత్తి” మాదిరిగా వెలుగులు పంచి తాము కరిగిపోయారు. సామాజిక సేవారంగమైన ‘జర్నలి జంలో’ పనిచేసినవారిని పట్టించుకోవడం ప్రభుత్వం వారి సేవలకు ఇచ్చే కనీస గుర్తింపు! తెలంగాణలో “ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని ప్రభుత్వం మార్చి 6వ తేదీనుంచి ప్రారంభించనుంది. ఈ కార్యక్రమంలో వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు పరిశీలన, గడపగడపకు వెళ్లి సమస్యలను తెలుసుకునే కార్యక్రమం చేపట్టనుంది.**

**ఇందులో భాగంగానే “వయోవృద్ధ పాత్రికేయుల” (రిటైర్డ్ జర్నలిస్టుల) పింఛను చెల్లింపు కూడా సంక్షేమ కార్యక్రమంలో భాగంగా అమలు చేయాలని “నేటిధాత్రి” దినపత్రిక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖలమంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలకు విజ్ఞప్తి చేస్తోంది.**

# నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాల ఎంపిక

- తెలంగాణ నుంచి ములుగు జిల్లాకు అవకాశం
- కేంద్రమంత్రి అన్నపూర్ణాదేవికి మంత్రి సీతక్క కృతజ్ఞతలు



న్యూఢిల్లీ , నేటిధాత్రి:
కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవితో రాష్ట్ర మంత్రి సీతక్క ఈరోజు(శనివారం) భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మహిళలు, బాలికల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై చర్చించారు. నిర్భయ నిధి కింద కేంద్ర ప్రభుత్వం మహిళలు, బాలికల కోసం సమ్మిళిత నగరాలు కార్యక్రమాన్ని చేపట్టింది. నిర్భయ ఫండ్ కింద దేశవ్యాప్తంగా 10 జిల్లాలను ఎంపిక చేసింది. ఈ జాబితాలో తెలంగాణ నుంచి ములుగు జిల్లాను ఎంపిక చేయడంపై మంత్రి సీతక్క ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు కేంద్ర మంత్రి అన్నపూర్ణా దేవికి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

నిర్భయ నిధి కింద ములుగు జిల్లాకు రూ.10 కోట్లు విడుదల చేస్తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నపిల్లల సంరక్షణ కోసం గ్రామాల్లో క్రెష్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం క్రెష్ సెంటర్ వర్కర్లకు రూ.5,000 మాత్రమే వేతనం ఉండటంతో సిబ్బంది కొరత ఏర్పడుతోందని.. దీంతో వేతనాలు పెంచాలని కేంద్రమంత్రిని కోరినట్లు మంత్రి తెలిపారు. ఈ ప్రతిపాదనపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని మంత్రి పేర్కొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబాల ఆర్థికాభివృద్ధికి క్రెష్ సెంటర్లు చాలా అవసరమని సీతక్క వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం దాదాపు 1,000 క్రెష్ సెంటర్లు పనిచేస్తున్నాయని.. తక్కువ వేతనాల కారణంగా సిబ్బంది కొరత ఉందని తెలిపారు. త్వరలో రాష్ట్రంలో 15,000 అంగన్వాడీ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2,000 అంగన్వాడీ భవనాల నిర్మాణం చేపడుతున్నామని, అంగన్వాడీ మౌలిక వసతుల కోసం బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించామని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు పాలతో పాటు త్వరలో బ్రేక్‌ఫాస్ట్ కూడా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లకు రూ.2 లక్షల వరకు బెనిఫిట్లు అందిస్తున్నామని.. కేంద్రం నుంచి అంగన్వాడీ వేతనాల్లో పెంపు అవసరమని మంత్రి సీతక్క వెల్లడించారు.

# పారా అథ్లెట్ పోటీల్లో జిల్లా అథ్లెట్ల అద్భుత ప్రదర్శన




వరంగల్, నేటిధాత్రి:
వరంగల్ జిల్లాకు చెందిన పారా అథ్లెట్లు ఏ.లోకేష్, పి.మమత ఢిల్లీలో జరిగిన ప్రతిష్టాత్మక వరల్డ్ పారా అథ్లెటిక్స్ గ్రాండ్ ప్రిక్స్ పోటీల్లో అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. మార్చి 11 నుంచి 14 వరకు జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పోటీలు జరిగాయి. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఏ.లోకేష్ ఎఫ్-46 విభాగం) తన ప్రతిభను చాటుతూ జావెలిన్ త్రో, షాట్‌పుట్ విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించి రాష్ట్ర ఖ్యాతిని చాటారు. పి.మమత కూడా అసాధారణ ప్రతిభ కనబరిచి షాట్‌పుట్, జావెలిన్‌త్రో విభాగాలలో రెండు కాంస్య పతకాలు సాధించారు. వారి విజయంపై క్రీడా అధికారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.
ఈ విజయాలు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తాయని వెల్లడించారు.

# అభివృద్ధి చేసే బాధ్యత నాది

- బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర
- కరీంనగర్ మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టుకు
- స్థానిక కార్పోరేటర్లతో కలిసి పదివేలమంది నడక
- రాజకీయాలకు సంబంధం లేదన్న కేంద్రమంత్రి
- కొండగట్టును అభివృద్ధి చేస్తామని హామీ



కరీంనగర్, నేటిధాత్రి:
కొండగట్టును అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకుంటామని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ అంజన్న ఆశీర్వాద యాత్ర పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు మహా పాదయాత్ర చేపట్టారు. కేంద్ర మంత్రితో పాటు ఇటీవల గెలుపొందిన కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. కరీంనగర్ మేయర్ పీఠం భాజపా కైవసమైతే కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా బండి సంజయ్ ప్రకటించారు. ఈ మేరకు స్థానిక ప్రజాప్రతినిధులు, 10 వేల మంది కార్యకర్తలతో కలిసి సంజయ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. తన కొండగట్టు పాదయాత్ర రాజకీయాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. 'అంజన్న ఆశీర్వాద' పేరుతో శనివారం మహా పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. కరీంనగర్ మహాశక్తి అమ్మవారి దేవాలయం నుంచి కొండగట్టు అంజన్న ఆలయం వరకు ఈ పాదయాత్ర కొనసాగుతోంది. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని బీజేపీ ప్రజాప్రతినిధులు ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. 40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతోంది. సాయంత్రం కొండగట్టుకు ఈ పాదయాత్ర చేరుకోనుంది. బీజేపీ శ్రేణులు ఈ పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో పది వేలమంది పాల్గొనేలా ప్లాన్ చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. కొండగట్టు అంజన్న ఆశీర్వా దం, ప్రజల ఆశీర్వాదంతో కరీంనగర్ కార్పొరేషన్‌లో విజయం సాధించామని పేర్కొన్నారు. మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు ఈ పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ వివరించారు. పదోతరగతి పరీక్షలు ఉన్నందున విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఈ పాదయాత్ర కొనసాగుతోందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నది ఎన్డీయే భాగస్వామ్య ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తమ ఎన్డీయే కూటమి మిత్రుడేనని తెలిపారు. కొండగట్టు అభివృద్ధికి టీటీడీ నిధులను పవన్ కల్యాణ్ కేటాయించారని ప్రస్తావించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు కొండగట్టు అభివృద్ధిని పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రసాదం స్కీమ్ కింద కొండగట్టు, వేములవాడ, ఇల్లందకుంట ఆలయాలను అభివృద్ధి చేస్తామని కేసీఆర్ హయాంలో చెప్పారని.. కానీ చర్యలు మాత్రం చేపట్టలేదని ఆగ్రహించారు. ఎంఐఎంను తాము భూస్థాపితం చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. 'సర్వేజన సుఖీనోభవంతు మా నినాదం' అని చెప్పుకొచ్చారు. తుంగతుర్తి ఎమ్మెల్యే బ్రాహ్మణుల మీద మాట్లాడిన మాటలను తీవ్రంగా



ఖండిస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేకి అని ఆరోపిం చారు. హిందువుల గురించి అనుచితంగా మాట్లాడే పరిస్థితి కాంగ్రెస్ సర్కార్‌లో వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మళ్లీ ఎలా గెలిస్తారో చూస్తామని హెచ్చరించారు. తుంగతుర్తిలో ఆయన పతనం ప్రారంభమైందని ధ్వజమెత్తారు. హిందు దేవుళ్లను మోసం చేసి మరో దేవుడు దగ్గరకు ఆయన ఎలా వెళ్తారని ప్రశ్నించారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మీద మత విద్వేషాలను రెచ్చిగొట్టినందుకు కేసు పెట్టాలని ప్రభుత్వాన్ని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.

# టాంజానియాకు టెక్నాలజీ సహకారం. ముందుకొచ్చిన తెలంగాణ



హైదరాబాద్, నేటిధాత్రి :
టాంజానియాతో వ్యూహాత్మక భాగస్వామ్యానికి తెలంగాణ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. డిజిటల్ ఎకానమీగా మారాలన్న టాంజానియా లక్ష్యానికి సాంకేతిక సహకారం అందించడానికి తెలంగాణ ముందుకు వచ్చింది. టాంజానియా ఉన్నతస్థాయి ప్రతినిధి బృందంతో మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, టూరిజం, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో కలిసి పనిచేయాలని నిర్ణయం తీసుకున్నారు. డిజిటల్ గవర్నెన్స్, స్టార్టప్ ఇన్నోవేషన్ ఎకోసిస్టం అభివృద్ధిపై సహకారం పెంచాలని ఇరు పక్షాలు అంగీకరించాయి.

టాంజానియాలో ఫార్మా డిస్ట్రిబ్యూషన్ హబ్ ఏర్పాటు చేసే అవకాశాలపై అధ్యయనం చేయనున్నారు. తెలంగాణ 'మీ సేవ' మోడల్ ద్వారా పౌర సేవల డెలివరీ విధానంపై మార్గదర్శకత్వం అందించాలని సమావేశంలో నిర్ణయించారు. 'వీ హబ్' ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం కల్పించే అంశంపై చర్చించారు. స్కిల్లింగ్, రీ-స్కిల్లింగ్, అప్ - స్కిల్లింగ్ రంగాల్లో కూడా సహకారం అందించాలని సమావేశంలో నిర్ణయంచారు. 'త్వరలో తెలంగాణతో ఎంవోయూ కుదుర్చుకుంటాం. ఈ భాగస్వామ్యం రెండు దేశాల మధ్య సాంకేతిక, ఆర్థిక సంబంధాలను మరింత బలోపేతం చేస్తుంది' అని టాంజానియా మంత్రి ప్రకటించారు.

# 'మూసీ నదికి పునరుజ్జీవం'పై నేడు కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్..!



**హైదరాబాద్, నేటిధాత్రి:**
మూసీ నదికి పునరుజ్జీవం పేరుతో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న అక్రమాలపై ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి నిలదిస్తూనే ఉంది. మూసీ ప్రక్షాళన పేరుతో పేదల ఇండ్లను కూలగొడుతూ రేవంత్ ప్రభుత్వం చేస్తున్న ఆగడాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలుమార్లు మండిపడ్డారు. 'మూసీ నదికి పునరుజ్జీవం' పేరుతో జరుగుతున్న అక్రమాలపై ఇవాళ కూడా కేటీఆర్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నట్లు సమాచారం. ఈ మేరకు శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రెస్ మీట్ నిర్వహిస్తారని తెలుస్తోంది. ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో 'మూసీ నది ప్రక్షాళన' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు చేస్తున్న అన్యాయాలను కేటీఆర్ ఎండగట్టనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎవరికీ నష్టం కలగకుండా, ఏ ఒక్క ఇల్లును కూలగొట్టకుండా మూసీ నది ప్రక్షాళన, అభివృద్ధి కోసం చేపట్టిన ప్రణాళికలను కూడా ఆయన వివరించనున్నట్లు సమాచారం. మూసీ బాధితులకు భరోసా కల్పిస్తూ.. వారికి ప్రభుత్వ దురాగతాల గురించి వివరంగా వెల్లడించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి.

# బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, నేటిధాత్రి:
గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు.
ఇవాళ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్(ఫ్రా+) సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు.
ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు.
అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం 6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.
ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 180042500333 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

# శబరిమలలో మహిళలకు ప్రవేశం

- యూ టర్న్ తీసుకున్న కేరళ ప్రభుత్వం
- 50 ఏళ్ల లోపు వారికి అనుమతి కుదరదు
- సుప్రీంకు నివేదించిన రాష్ట్ర ప్రభుత్వం



తిరువనంతపురం, నేటిధాత్రి:
50 ఏళ్లలోపు మహిళల్ని శబరిమల ఆలయంలోకి అనుమతించే అంశంపై కేరళలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై 10 నుంచి 50 ఏళ్లలోపు మహిళల్ని ఆలయంలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. ఈ మేరకు కేరళం సీఎం పినరయి విజయన్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. శుక్రవారం జరిగిన క్యాబినెట్ మీటింగ్‌లో దీనిపై ఆమోదం లభించింది. ఈ విషయాన్ని ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. భక్తుల మనోభావాలు, ఏళ్లుగా వస్తున్న సంప్రదాయాల్ని దృష్టిలో ఉంచుకుని, వాటిని కాపాడాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అయితే, త్వరలోనే కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, రాజకీయ కోణంలోనే ఎల్డీఎఫ్ (లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్) ఈ నిర్ణయం తీసుకుందని రాష్ట్రంలోని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. శబరిమల ఆలయంలోకి వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ప్రవేశం కల్పించాలని కొన్నేళ్లక్రితం ఆందోళనలు చెలరేగాయి. అయితే, ఈ నిర్ణయాన్ని శబరిమల ఆలయ యాజమాన్య బాధ్యతలు చూసే ట్రావెన్‌కోర్ దేవస్థాన బోర్డు వ్యతిరేకించింది. ఎప్పటినుంచో ఉన్న సంప్రదాయం ప్రకారం.. మహిళలకు మెనుస్ట్రువల్ సైకిల్ ఉండే పదేళ్ల వయసు నుంచి 50 ఏళ్ల వయసు మహిళల్ని ఆలయంలోకి అనుమతించబోమని తెలిపింది. ఈ నిర్ణయాన్ని 2018లో ప్రభుత్వం వ్యతిరేకించింది. అన్ని వయసుల వారికి ఆలయ ప్రవేశం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజ్యాంగం ఇచ్చిన హక్కు ప్రకారం అందరు మహిళలు ఆలయంలోకి వెళ్లొచ్చని తెలిపింది.
అయితే, ఇప్పుడు ఈ నిర్ణయాన్ని ఎల్డీఎఫ్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. పాత సంప్రదాయాల ప్రకారమే 50 ఏళ్లలోపు మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తామని కోర్టుకు తెలిపింది. ఈ అంశంలో ప్రభుత్వ నిర్ణయం ఏంటో చెప్పేందుకు తుది గడువు కావడంతో తాజా నిర్ణయాన్ని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ఈ అంశంపై వచ్చే నెల 7 నుంచి సుప్రీంకోర్టులో వాదనలు జరగనున్నాయి. మరోవైపు ప్రభుత్వం యూటర్న్ తీసుకోవడంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. ఇంతకాలం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడిన వారిపై నమోదైన కేసుల సంగతేంటని ప్రశ్నిస్తున్నాయి. ఈ నిరసనలకు సంబంధించి నమోదైన కేసుల్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని బీజేపీ డిమాండ్ చేస్తోంది.

# పెట్రోల్, డీజిల్‌లకు కొరత లేదు

- బాటిళ్లలో వాటిని సరఫరా చేస్తే కఠిన చర్యలు
- తమిళనాడు ఘటనలో డీలర్‌షి రద్దు చేసిన కేంద్రం
- ఇంధన సరఫరాలపై పెట్రోలియం శాఖ కీలక ఆదేశాలు జారీ



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో ఇంధన కొరత ఏర్పడుతుందంటూ జరుగుతున్న ప్రచారానికి తెరదించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు మొదలుపెట్టింది. ముందు జాగ్రత్తగా పెట్రోల్ , డీజిల్ ను.. సీసాలు, డబ్బాలు లాంటి విడి పాత్రలలో నిల్వ చేసుకోవడంపై కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఓ ప్రకటన జారీచేసింది. అదే సమయంలో దేశవ్యాప్తంగా అన్ని పెట్రోల్ బంకుల్లో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపింది. ఇటీవల తమిళనాడులోని ఒక రిటైల్ అవుట్‌లెట్‌లో వినియోగదారుడికి లూజ్ కంటైనర్‌లో పెట్రోల్ పోసిన విషయం తమ దృష్టికి వచ్చిందని పెట్రోలియం మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇది భద్రతా నిబంధనలకు పూర్తిగా విరుద్ధమని, అందుకే ఆ పెట్రోల్ బంక్ లైసెన్స్‌ను తక్షణమే సస్పెండ్ చేసి, సంబంధిత యాజమాన్యంపై చర్యలు తీసుకున్నామని వెల్లడించింది. ఇలాంటి చర్యలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూడాలని పేర్కొన్నది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు, డీలర్లకు కఠిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. ఇంధనాన్ని సరఫరా చేసేటప్పుడు భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. పెట్రోల్ వంటి మండే స్వభావం ఉన్న ఇంధనాన్ని అసురక్షిత పద్ధతుల్లో నిల్వ చేయడంవల్ల తీవ్రమైన అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, ప్రజలు ఈ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కేంద్రం సూచించింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ తాజాగా కీలక ప్రకటన చేసింది. దేశంలో పెట్రోల్, డీజిల్‌కు కొరత లేదని భరోసా ఇచ్చింది. కంగారు పడి కొనుగోళ్లకు దిగవద్దని ప్రజలకు సూచించింది. సాధారణ కంటెయినర్‌లలో పెట్రోల్, డీజిల్ నిల్వ చేయడం ప్రమాదకరమని హెచ్చరించింది. ఇక గృహవినియోగ ఎల్‌పీజీ సిలిండర్‌ల విషయంలో నెలకొన్న భయాందోళనలపై ఇటీవల మార్కెటింగ్ ఆయిల్ రిఫైనరీ విభాగం జాయింట్ సెక్రెటరీ కూడా స్పందించారు. ఎల్‌పీజీ డెలివరీల్లో ఎలాంటి ఆటంకాలు లేవని అన్నారు. గ్యాస్ ఉత్పత్తిని భారతీయ రిఫైనరీలు 30 శాతం మేర పెంచాయని అన్నారు. గృహ వినియోగదారులు, ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఈ జాగ్రత్త తీసుకున్నట్టు తెలిపారు. ఇక కమర్షియల్ గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించిన వ్యవహారాల నిర్వహణను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు బదిలీ చేసింది. కీలక రంగాలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా జరిగేలా మార్గదర్శకాల రూపకల్పన, అమలు బాధ్యతలను రాష్ట్రాలకు బదిలీ చేసింది.



# జహీరాబాద్-అల్గోల్ రహదారిని నరకప్రాయంగా చాలా అధ్వాన్నంగా వర్ణించారు.

▶▶అధికారుల నిర్లక్ష్యంపై శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గం నుండి అల్గోల్ వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం మరణ ఉచ్చుగా మారిపోయింది. రోజూ వందలాది వాహనాలు ప్రయాణించే ఈ కీలకమైన రోడ్డు పూర్తిగా గుంతలతో నిండిపోయి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను కలిగిస్తోంది. గత కొంతకాలంగా రోడ్డు దారుణమైన స్థితికి చేరుకున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారులు దాని వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల వైఖరిపై శ్రీనివాస్ రెడ్డి నిరాశ: ఈ రోడ్డు దుస్థితిని గమనించిన స్థానిక నాయకుడు శ్రీనివాస్ రెడ్డి గతంలో అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. తాను స్వయంగా వినతిపత్రాలు సమర్పించి, రోడ్డు మరమ్మతులు కోరినప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదని ఆయన ఫిర్యాదు చేశారు. అధికారులను ఎన్నిసార్లు ప్రశ్నించినా క్షేత్ర స్థాయిలో పనులు ప్రారంభించకుండా సాకులు చెబుతూ జాప్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదాల భయం: "ఈ రోడ్డుపై ప్రయాణించడం అంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించడమే. భారీ గుంతల కారణంగా ద్విచక్ర వాహనదారులు పడి తీవ్రంగా గాయపడుతున్నారు. రాత్రిపూట ఈ రోడ్డుపై ప్రయాణించడం మరింత ప్రమాదకరంగా మారింది" అని శ్రీనివాస్ రెడ్డి ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. తక్షణ చర్యకు డిమాండ్: ప్రజా ప్రతినిధులు మరియు ఉన్నతాధికారులు గాఢ నిద్ర నుండి మేల్కొని, వెంటనే నిధులు మంజూరు చేయాలని మరియు ఈ రహదారికి యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

# కొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు. ఎస్ఐ సందర్శించారు.

▶▶ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్



**జహీరాబాద్, నేటిధాత్రి:** సమాజంలో రోడ్డు భద్రతను పెంచే ప్రయత్నంలో భాగంగా, ప్రమాదాలను నివారించడానికి కెవి స్కూల్ జంక్షన్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల కృష్ణాపూర్ రోడ్ ప్రాంతాలలో కొత్త స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు. హౌఈ కొలత వాహనాల వేగాన్ని నియంత్రిస్తుంది మరియు పాదచారులు మరియు విద్యార్థుల భద్రతను మెరుగుపరుస్తుంది. హౌకొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు. హౌకెవి స్కూల్ జంక్షన్, కృష్ణాపూర్ రోడ్. హౌరోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు భద్రతను పెంచడం. హౌస్థానిక నివాసితులు మరియు వాహనదారుల భద్రతను పెంచడానికి ఈ నవీకరణ ఒక ముఖ్యమైన ఝరాసంగం. పోలీస్ స్టేషన్ ఎస్ఐ క్రాంతికుమార్ పటేల్ అన్నారు

# మేదపల్లి గ్రామంలో కరెంటు గోసలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలం మేదపల్లి గ్రామంలో తరచూ విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సామాజిక కార్యకర్త ప్రవీణ్ కుమార్ పాటిల్ తెలిపారు. రోజుకు పలుమార్లు కరెంటు పోవడంతో గృహ అవసరాలు, రైతుల వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని అన్నారు. సమయంలో కూడా విద్యుత్ సరఫరా సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించి నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరారు. గ్రామ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రహదారిపై గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు




**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, కోహిర్ మండలం దిగ్వాల్ రాయపల్లి సమీపంలో ముంబై–హైదరాబాద్ 65వ జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని జీర్లపల్లికి చెందిన రాజు (48) అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతని కుడి కాలు పాదం, మూడు దంతాలు విరిగిపోయాయి. స్థానికులు సమాచారం అందించడంతో 108 సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, రాజుకు ప్రథమ చికిత్స అందించి జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మద్యం సేవించి ఉండడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు.

# న్యాల్కల్ మండలంలో పదో తరగతి పరీక్షలకు 455 మంది విద్యార్థులు హాజరు



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్ మండలంలో నేటి నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. మండల విద్యాశాఖాధికారి (ఎంఈవో) మారుతి తెలిపిన వివరాల ప్రకారం, మూడు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 455 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 45 మంది పర్యవేక్షక సిబ్బందిని నియమించారు. విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని, సమయానికి కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు చేశారు.

# స్పెల్లింగ్ బీ జాతీయస్థాయి పోటీలకు సరస్వతి విద్యార్థి



**రామడుగు, నేటిధాత్రి:** జాతీయ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీలకు కరీంనగర్ జిల్లా రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థిని ఉప్పు అన్విత ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల నిజామాబాద్లో నిర్వహించిన జోనల్ స్థాయి స్పెల్లింగ్ బీ పోటీల్లో అన్విత తృతీయస్థానంలో నిలిచి జాతీయస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఈసందర్భంగా ఆయన సూచించారు. అనంతరం జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన అన్వితను విశ్వం ఎడ్యుటెక్ జోనల్ హెడ్ వినాయక్, ఇంటర్నేషనల్ మెమొరీ ట్రైనర్ దైవాల వేణుకుమార్, స్కూల్ కో కరస్పాండెంట్ ఉప్పుల సత్యం, ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

# నిమ్జ్ ఫస్ట్ ఫేజ్ ప్రారంభం..




**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం: నిమ్జ్ జాతీయ పెట్టుబడులు, ఉత్పాదక మండలి అనేది తెలంగాణ పారిశ్రామిక రంగంలో ఒక కీలకమైన ప్రాజెక్ట్ ఇది. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ వద్ద ఏర్పాటు సుమారు 12,635 ఎకరాల్లో విస్తరించాలని 2013లో కేంద్ర ప్రభుత్వం ప్రాజెక్టును ప్రారంభించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అలసత్వంతో కొంతమేరకు భూసేకరణ ఆలస్యమైంది. ప్రస్తుతం ఝరాసంగం మండలంలో బర్దిపూర్, ఎల్గోయి, చిల్లపల్లి, చిల్లపల్లి తండా గ్రామాల్లో సుమారుగా 3,245 ఎకరాల భూమిలో వివిధ పరిశ్రమల స్థాపన కోసం ఫస్ట్ ఫేజ్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి పనులు ప్రారంభం కావడంతో 14 ఏళ్ల నిరీక్షణకు తెరపడినట్లు అనిపిస్తుంది. దేశంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు, పరిశ్రమల ఉత్పాదకతను పెంచేందుకు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో నిమ్జ్ (జాతీయ పెట్టుబడులు, ఉత్పాదక మండలి) ప్రాజెక్టును ప్రారంభించింది. దేశవ్యాప్తంగా సుమారు 13 నిమ్జ్ ప్రాజెక్టులను ప్రతిపాదించగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు రెండు ప్రాజెక్టులు కేటాయించారు. వాటిలో ఒకటి ప్రస్తుత తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని ఝరాసంగం, న్యాల్కల్ మండలాల్లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అయితే కేంద్ర ప్రభుత్వ నిర్లిప్తత, రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ సమస్యల కారణంగా నిమ్ ప్రాజెక్టు పనులు చాలా సంవత్సరాలుగా ముందుకు సాగలేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొంత మేర భూసేకరణ చేపట్టింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశ్రమల స్థాపన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. దీంతో టీఎస్ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆధ్వర్యంలో అధికారులు నిమ్జ్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేశారు. దీంతో నిజ్జా ప్రాంతంలో మౌలిక వసతుల ఏర్పాటుతో పాటు పరిశ్రమల స్థాపనకు చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.



▶▶**పలు పరిశ్రమలకు భూముల కేటాయింపు....** నిమ్జ్ పరిశ్రమల స్థాపన కోసం ముందుకు వచ్చిన పలు పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం భూములు కేటాయించింది. ఈవీఎం టెక్నాలజీ సంస్థకు 511 ఎకరాలు కేటాయించింది. ఈ సంస్థ రూ. వెయ్యి కోట్ల రూపాయలతో పరిశ్రమలు స్థాపించనున్నది. ఈ సంస్థకు సంబంధించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే శంకుస్థాపన చేసింది. భారీ ప్రహరీ గోడ పనులు జోరుగా కొనసాగుతున్నాయి. అదేవిధంగా ఎలక్ట్రానిక్ వాహనాల తయారీ సంస్థ ట్రైటాన్ రూ. 2,100 కోట్ల పెట్టుబడికి ప్రభుత్వం ఒప్పందం కుదిరించుకుంది. హ్యుందాయ్ మోటార్ కంపెనీ (ఈవీ ఆటోమోటివ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్) కంపెనీకి 675 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా ఈ సంస్థ సుమారుగా రూ. 8,528 కోట్ల రూపాయలతో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. సంస్థకు సంబంధించిన ప్రతినిధులు ఇటీవలనే స్థలాన్ని పరిశీలించారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే 4,276 మంది స్థానిక యువతకు ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తుందని భావిస్తున్నారు. త్వరలో ఈ కంపెనీకి సంబంధించి శంకుస్థాపన జరుగనున్నట్లు ప్రచారం కొనసాగుతోంది.

▶▶**మౌలిక వసతుల కల్పనలో ముందుకు.....** మొదటి విడతగా సేకరించిన భూముల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాయి. ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ వాటా 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వ వాటా 51 శాతం చొప్పున పెట్టుబడులు పెట్టనున్నారు. దాదాపు రూ. 2,369 కోట్ల వ్యయంతో నిమ్జ్ ప్రాజెక్టు కోసం మొదటి విడతగా సేకరించిన 3,245 ఎకరాల భూముల్లో రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ, నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి అమలు ట్రస్ట్ కలిసి పారిశ్రామిక అభివృద్ధి పనులు చేపట్టనున్నాయి.

▶▶**జోరుగా కార్మికుల కోసం షెడ్ల నిర్మాణం...** నిమ్జ్ పలు పరిశ్రమల నిర్మాణం కోసం ఉండేందుకు కార్మికుల కోసం దాదాపు 100 షెడ్ల నిర్మాణం జోరుగా కొనసాగుతోంది. 24/7 పనులు సాగేందుకు వీలుగా విద్యుత్, నీటి సరఫరా, వైద్యం, భోజనశాలలు, డ్రైనేజీ, భద్రత ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. మొత్తానికి 14 సంవత్సరాల నిరీక్షణకు పరిశ్రమల స్థాపన కోసం ఏర్పాటు చేస్తున్న వ్యవస్థలతో తెరపడినట్లు కనిపిస్తుంది.

# ఎలక్ట్రికల్ టూ త్రీ వీలర్ వాహనాలకు దరఖాస్తుల ఆహ్వానం

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ షెడ్యూల్డ్ కులాల సహకార అభివృద్ధి సంఘం లి., హైదరాబాద్ ఎస్సీ యాక్షన్ ప్లాన్ 2025–26 ను విడుదల చేయడం జరిగినది. ఈ ఆక్షన్ ప్లాన్ లో బ్యాంకు అనుసంధానం తో ఆర్థిక సహాయ పథకములు రవాణా రంగం పథకం క్రింద ఈవి టూ వీలర్, ఈవి త్రి వీలర్, వ్యవసాయ పథకములు క్రింద సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్ ఆహ్వానించడమైనది. ఆహ్వానించడమైనదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని మండలాల మున్సిపాలిటి పరిధి లోని షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులు, వ్యవసాయేతర పథకములకు వయస్సు 21 నుండి 50 సం!! ల వరకు వ్యవసాయ ఆధారిత పథకములకు వయస్సు 21 నుండి 60 సం!! కలిగిన వారు ఆన్లైన్ ప్రక్రియ(ంశీఎఎం.ఎస్ర్సస్ర.ప్రశీజ.అఅ) ఈనెల 17 నుండి 24 వరకు దరఖాస్తు చేసుకోవాలి అభ్యర్థుల యొక్క సంవత్సర ఆదాయం రూ. 1,50,000 గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 2,00,000/- (పట్టణ ప్రాంతాలైన మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పొరేషన్ వారికి) మించకుండా ఆదాయం కలిగి ఉండాలి. అభ్యర్థులు ఆన్లైన్ చేసుకోవటానికి అవసరమైన పత్రములు: ఆధార్ కార్డ్ రేషన్ కార్డు / ఫుడ్ సెక్యూరిటీ కార్డు కుల ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది) ఆదాయ ధృవీకరణ పత్రం (మీసేవ జారీ చేసింది) శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగం పథకములకు) ఈవి ద్విచక్ర వాహనాల కోసం ఎస్.సి వ్యవస్థాపకులు / గిగ్ కార్మికులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుంది. జొమాటో స్విగ్గీ రాపిడో ఉబర్ సమర్పించాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు

# వనపర్తి లో ఆర్టీఏ నెంబర్ రిజిస్ట్రేషన్ లేని వాహనాలు రోడ్లపై పార్కింగ్

వారు ప్రజలపై దాదాగిరి



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆ ర్టి ఏ రిజిస్ట్రేషన్ లేని నెంబర్ ప్లేట్ లేని వాహనాలు రోడ్లపై పార్కింగ్ చేసి అనధికారికంగా వస్తువులను అన్లోడింగ్ చేసి దింపుతున్నారు . రోడ్డుపై వెళ్లే ద్విచక్ర వాహనాల వారిపై రోడ్డుపై నడిచే ప్రజలపై దాదాగిరి చేసి నానా హంగామా సృష్టిస్తున్నారని ఆపై దాడులు కూడా చేస్తున్నారని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎంఏ ఖాదర్ పాషా ఆందోళన వ్యక్తం చేశారు గతంలో టౌన్ ఎస్ఐ గా పని చేసిన వెంకటేష్ గౌడ్ వనపర్తి పట్టణంలో రోడ్లపై వాహనాలు ఆపకుండా చర్యలు తీసుకున్నారని ఆయన గుర్తు చేశారు . కమాన్ సెంటర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకృష్ణయ్య విగ్రహం దగ్గర వర్తక సంఘం భవనం దగ్గర నెంబర్ ప్లేట్ లేని వాహనాలు ఇతర ప్రాంతాల నుంచి సరుకులు తెచ్చి దింపుతున్నారని ఆ వాహనాలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన వస్తువులను దింపుతూ వనపర్తి ప్రజలపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . వనపర్తి జిల్లా రవాణా శాఖ అధికారి జిల్లా ఎస్పీ స్పందించి చర్యలు తీసుకొని వాహనాలను తనిఖీలు నిర్వహించి జిల్లా రవాణా శాఖ అధికారి వాహనాలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు . అదేవిధంగా పాత బస్టాండ్ కొత్త బస్టాండ్ కర్నూల్ రోడ్ అంబేద్కర్ చౌరస్తా కమాన్ చౌరస్తా హనుమాన్ టీటీడీ దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహం దగ్గర జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర రోడ్లపై వాహనాలు ఆపకుండా చర్యలు తీసుకొని జరిమానాలు విధించాలని ప్రజల పై దాడులు చేసే వాహనాల వారి గూర్చి సీ సీ కెమెరాలతో రికార్డింగ్ ఆధారాలు తీసుకొని కేసు లు నమోదు చేయాలని ఆయన జిల్లా ఎస్పీని కోరారు

# చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చెస్ బోర్డుల పంపిణీ



**రామడుగు, నేటిధాత్రి:** కరీంనగర్ జిల్లా రామడుగు మండలంలో గల ముప్పై రెండు ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ఆర్ఐ ముసుగు శ్రీనివాసరెడ్డి సహకారంతో ప్రతి పాఠశాలలో చదువుతున్న ప్రతి ఇరవై మందికి ఒక్క చెస్ బోర్డు చొప్పున నూటాఆరు చెస్ బోర్డులను స్థానిక రామడుగులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ పాఠశాలల నుండి వచ్చినటువంటి ఉపాధ్యాయులకు చెస్ బోర్డులను పంపిణీ చేయడం జరిగినది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రంగనాథ శర్మ హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మంచి అలవాట్లు కలిగి ఉండాలని, మేధోసంపత్తి ఎదుగుదల, ఆత్మవిశ్వాసం, సరియైన నిర్ణయాలు తీసుకోవడం, మంచి భవిష్యత్తును నిర్ణయించుకునే అవకాశాలు పెంపొందించే దిశగా ప్రతి ఒక్కరూ ముందు వరుసలో ఉండేలా, తీర్చిదిద్దేందుకు చెస్ నెట్వర్క్ ఆధ్వర్యంలో చెస్ బోర్డులు పంపిణీ చేస్తున్నామని తెలియజెప్పినారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ దత్తాత్రేయ శర్మ, రూపారాణి, కే.సురేష్, చెస్ నెట్వర్క్ ప్రోగ్రాం మేనేజర్, విద్యాసాగర్, రామడుగు మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# భాదిత కుటుంబానికి నిత్యవసర సరుకుల వితరణ



**పరకాల, నేటిధాత్రి:** ఆర్ఎంపి,పిఎంపి.వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండలంలోని మల్లక్కపేట గ్రామంలో అసోసియేషన్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు పైడిపాల వెంకటేశ్వర్లు చిన్ననాటి మిత్రుడైన చెరిపెల్లి శంకర్ తల్లి చెరిపెల్లి ఐలమ్మ అనారోగ్యం కారణంగా గత కొద్దిరోజుల కిందట చనిపోయిన విషయం తెలుసుకొని వారిని కలిసి పరామర్శించి వారి ఇంటి అవసర నిమిత్తం బియ్యము మరియు నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ పరకాల మండల అధ్యక్షులు దొమ్మటి బాబురావు,గౌరవ అధ్యక్షులు గందె శ్రీనివాస్,కోశాధికారి ఎండి.యాకోబు మరియు గ్రామస్తులు తిక్క సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నాయకుడు విక్రమ్ జన్మదిన వేడుకలు



ఉపాధిహామీ కూలీలకు మజ్జిగ,పండ్లు పంపిణీ

**పరకాల, నేటిధాత్రి:** మండలం నాగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గుండెబోయిన విక్రమ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా శనివారం గ్రామంలో ఉపాధి హామీ ప్రజల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామ మాజీ సర్పంచ్,పరకాల మాజీ పీఏసీఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య, గ్రామ సర్పంచ్ ఏరుకొండ రమాదేవి శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ ఏరుకొండ సంతోష్, వార్డు సభ్యులు తూముల ప్రవీణ్,జాలిగపు రాజు,తిరుపతి,గొట్టె అనిల్ ,పైడిపాలశ్రీధర్ తదితర నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొని విక్రమ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు సందర్భంగా సుమారు 200 మందికి అరటిపండ్లు,చల్లా పంపిణీ చేశారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేయడం తన లక్ష్యమని విక్రమ్ తెలిపారు. రైతులు, శ్రమజీవులు,నిరుపేదలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యలపై స్పందించే యువ నాయకుడిగా ఆయన సేవలను పలువురు ప్రశంసించారు.

# ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి



ఐఎఫ్టియూ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ

**మేడ్చల్, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని ఐఎఫ్టియూ రాష్ట్ర సహాయ కార్యదర్శి పి శివ బాబు అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ శామీర్ పేట్ జిహెచ్ఎంసి కార్మికులు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న లేబర్ కొడులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా మార్చి 23న నిర్వహించనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజ్ఞయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మికులకు రోజుకు 8 గంటల పనిదినముతో పాటు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి మొరుగు శ్రీకాంత్ మాట్లాడుతూ కార్మికులను 12 గంటల పని శ్రమ దోపిడీ, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరియైనది కాదన్నారు. అలా చేస్తే భవిష్యత్తులో ఆమరణ దీక్షలు వెనుకాడబోమని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులకు పోచయ్య, యాదగిరి, కిట్టు, నగరాజు, కమలమ్మ, సుకున, భారతి, యాదమ్మ, కవిత, మౌనిక,కలమ్మ, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు

"నెమ్మదిగా స్థిరంగా విజయాలు – సురక్షితమైన ప్రయాణం."
ఎస్ఐ క్రాంతి కుమార్ పటేల్



**జహీరాబాద్, నేటిధాత్రి:** సమాజంలో రోడ్డు భద్రతను పెంచే ప్రయత్నంలో భాగంగా, ప్రమాదాలను నివారించడానికి కెవి స్కూల్ జంక్షన్ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం మండల కృష్ణపూర్ రోడ్ ప్రాంతాలలో కొత్త స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేశారు.హొఈ కొలత వాహనాల వేగాన్ని నియంత్రిస్తుంది మరియు పాదచారులు మరియు విద్యార్థుల భద్రతను మెరుగుపరుస్తుంది.హొకొత్త స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు.హొకెవి స్కూల్ జంక్షన్, కృష్ణపూర్ రోడ్.హొరోడ్డు ప్రమాదాలను నివారించడం మరియు భద్రతను పెంచడం.హొస్థానిక నివాసితులు మరియు వాహనదారుల భద్రతను పెంచడానికి ఈ నవీకరణ ఒక ముఖ్యమైన ఝరాసంగం. పోలీస్ స్టేషన్ ఎఫ్ఐ క్రాంతికుమార్ పటేల్ అన్నారు

# జహీరాబాద్ శివారులో లారీ-డీసీఎం ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ శివారులో శుక్రవారం అర్ధరాత్రి మచిలీపట్నం-పూణే రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.మహారాష్ట్ర నుండి హైదరాబాద్ కు ఉల్లిగడ్డ లోడ్ తో వెళుతున్న లారీ టైర్ పేలి డివైడర్ ను ఢీ కొనగా వెనుక నుంచి వస్తున్న డీసీఎం లారీని ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో సహదీప్ మండల్ (30), బాలాజీ (50) అనే ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో సంఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ప్రథమ చికిత్స అందించి, గాయపడిన వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం లబ్ది దారుల సాంకేతిక సమస్యలు పరిష్కరించాలి

▶▶ మంత్రి జూపల్లి హౌజి శీగ్ అధికారుల కు ఆదేశాలు



**వనపర్తి,నేటిధాత్రి:** జిల్లా లో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు, లబ్ధిదారుల ఎంపిక, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని, ప్రజా ధనం దుర్వినియోగం కాకుండా పారదర్శకత అవసరం అని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు వనపర్తి జిల్లా కలెక్టర్. కార్యాలయంలో ఏదుల, పాన్ గల్, చిన్నంబావి, వీపనగండ్ల మండలాలకు చెందిన సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీడీఓలు, డీపీఓ, డీఎల్పీఓలతో మంత్రి సమీక్షించారు.వనపర్తి జిల్లాలో కొల్లాపూర్ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సాంకేతిక ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని హౌసింగ్ పీడీ ఏఈలను ఆదేశించారు క్షేత్రస్థాయిలో సమస్యలను స్వయంగా పరిశీలించి నివేదిక ఇవ్వాలని మంత్రి కోరార గ్రామపంచాయతీలకు వచ్చే నిధులు, 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై మంత్రి అధికారులకు సూచనలు జారీ చేశారు ప్రభుత్వ నిధులను ఏ ఏ పనులకు వాడు కోవాలి , గ్రామా ల పట్టణాల అభివృద్ధి అధికారుల పాత్ర కీలకమని మంత్రి అన్నారు నీటి పారుదల శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, కాలువల లైనింగ్, డిస్ట్రిబ్యూషన్ పనుల పురోగతిని.ప్యాకేజీ-16 కాలువ పనుల్లో జరిగిన అవకతవకలపై సీఈ, ఎస్ఈ ని వివరాలను అడిగి మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు పనుల్లో నాణ్యత లోపించడం, నిధుల దుర్వినియోగంపై అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే ఈ అంశాన్ని రాష్ట్ర సాగునీటి శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు ప్యాకేజీ-16కు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని వెంటనే అందజేయాలని ఆదేశించిన మంత్రి, త్వరలోనే తాను స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పర్యవేక్షిస్తానని స్పష్టం చేశారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

# హోప్ ఫౌండేషన్ సేవలు భేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** సమాజం పట్ల బాధ్యతతో హోప్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు కొనియాడారు. శనివారం చందానగర్‌లో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన 175వ వారం అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మిరియాల రాఘవరావు, యువ నాయకులు మిరియాల ప్రీతమ్ కలిసి ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ తో కలిసి స్వయంగా ప్రజలకు భోజనాలను వడ్డించారు.రాఘవరావు మాట్లాడుతూమానవత్వమే పరమార్ధంగా కొండ విజయ్ కుమార్ అన్నదానంతో పాటు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం. ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు విచ్చేసినా, వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా హోప్ ఫౌండేషన్ సభ్యులు క్రమశిక్షణతో వడ్డించడం వారి సేవా నిరతికి నిదర్శనం. నిరంతరాయంగా 175 వారాల పాటుఅనంతరం ఫౌండేషన్ చైర్మన్ విజయ్ కుమార్ ను, సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ విష్ణు శివాలయంలో అన్నదానం



**మేడ్చల్, నేటిధాత్రి:** అన్నదానం మహాధానమని ప్రతీ శనివారం నిర్వహించే అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మూడుచింతలపల్లి మునిసిపల్ చైర్మన్ జాము రవి అన్నారు. కుటుంబ సభ్యులు, కౌన్సిలర్ ర్యాకల నీరజ్ గౌడ్ లతో కలసి ఉద్దెమర్రి శ్రీ విష్ణు శివాలయంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అజయ్, నవీన్ నాయక్, భూమేష్ గౌడ్, దత్తు గౌడ్, కేబుల్ శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ ఆడెపు ఉమా మహేశ్వరీ, బొద్దుల నిర్మలా వెంకటగిరి ప్రసాద్, ఆలయ కమిటీ చైర్మన్ ధర్మకర్తలు బూడిద రవీందర్ గౌడ్, సామల రాజిరెడ్డి, బురిగల్ల రమేష్, ఆకుల నాగేష్, భక్తులు పాల్గొన్నారు.

# అద్రాస్ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక



**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక ప్రజలు భాగస్వాములు కావాలని మూడుచింతలపల్లి మునిసిపల్ చైర్మన్ జాము రవి అన్నారు. మూడుచింతలపల్లి మున్సిపాలిటీ వార్డు 22, 23 అద్రాస్ పల్లిలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్ కుమార్, కౌన్సిలర్లు నీరజ్ గౌడ్, ప్రభాకర్, అజయ్ కుమార్, మేనేజర్ ఉష, మోహన్ సింగ్, నాయకులు వెంకటేష్, నర్సింలు, ప్రజలు పాల్గొన్నారు.

# భద్ర చలం సీతారాముల కల్యాణం తలంబ్రాల కొరకు వడ్ల ను వలచాలి



**వనపర్తి, నేటిధాత్రి:** గోపాల్ పెట్ మండల కేంద్రంలో వేరు వేరు గా రామ రాజు రామకోటి భద్రచలం సీతారాముల కళ్యాణం సందర్భంగా తలంబ్రాల కొరకు వడ్లు గోటితో ఉలవాలని పంపించారని గోపాల్పేటలో లో వడ్లను శ్రీ వాసవి సేవా సమితి వనపర్తి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు చిగుళ్లపల్లి శ్రీలత మహిళలకు పంపిణీ చేశారని శ్రీ వాసవి సేవ సమితి జాతీయ నేత పూరి సురేష్ ఒక ప్రకటన లో తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారని సురేష్ తెలిపారు

# జిల్లాలో సిలిండర్ల కొరత లేదు.



▶▶ ఒకరిపై ఉన్న సిలిండర్ మరొకరు వాడితే చర్యలు తప్పవు.

▶▶ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు, నేటిధాత్రి:** ములుగు జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత లేదని, వినియోగదారులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకరి పేరు మీద దిగుమతి అయిన సిలిండర్ ను ఇతరులు వాడకం చేసే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇండ్లలో వాడకం చేసుకునే సిలిండర్ల కు ఎలాంటి కొరత లేదని కేవలం ఇండస్ట్రియల్, హోటల్లో వాడుకునే కమర్షియల్ సిలిండర్ల కు కొంత కొరత ఉందని తెలిపారు. వినియోగదారులు గతంలో 15 రోజులకోసారి గ్యాస్ బుక్ చేసుకునేవారని, ప్రస్తుత పరిస్థితిలో 45 రోజులకు ఒకసారి సిలిండర్ బుక్ చేసుకోవాలని సూచించారు. జిల్లాలో డొమెస్టిక్ సిలిండర్ల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

# గ్యాస్ లేదు.. కట్టెలు ఖరీదు అవుతున్నాయి..

▶▶ ఫంక్షన్ హాళ్లలో మెనూ తగ్గించబడింది. ▶▶ శ్మశాన వాటికలపై కూడా ప్రభావం... ▶▶ కలప డిపోలు రేట్లు పెంచాయి

**జహీరాబాద్, నేటిధాత్రి:** ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం కారణంగా నగరంలో వాణిజ్య గ్యాస్ సరఫరా తగ్గడం ప్రజలను ఆందోళనకు గురిచేస్తోంది. ఇది ముఖ్యంగా వ్యాపార యజమానులలో ఆందోళన కలిగిస్తోంది. గత రెండు మూడు రోజులుగా గ్యాస్ లభ్యత కష్టంగా మారింది. గ్యాస్ సరఫరా తగ్గడం వల్ల కార్యకలాపాలు భారంగా మారుతున్నాయని హోటల్, హాస్టల్ నిర్వాహకులు ఫిర్యాదు చేస్తున్నారు. ఫంక్షన్ హాల్ నిర్వాహకులు మెనూను తగ్గించారు.





▶▶ **కట్టెలకు డిమాండ్..** నగరంలో గ్యాస్ కొరత కారణంగా, చాలా హోటల్, హాస్టల్ మరియు ఫంక్షన్ హాల్ నిర్వాహకులు కట్టెల వైపు మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా, వంటచెరుకు డిమాండ్ పెరిగింది. వంటచెరుకు కోసం కలప డిపోల వద్ద ప్రజలు బారులు తీరుతున్నారు. ఫలితంగా, కలప డిపో నిర్వాహకులు ధరలను అకస్మాత్తుగా పెంచారు. రూ.ల మధ్య ఉన్న కట్టెల ధర ఇప్పుడు రూ.ల మధ్య పెరిగింది. 1000 మరియు రూ. గ్యాస్ కొరతకు ముందు క్వింటాలుకు 1200 రూపాయలు ఉన్న ధర ఇప్పుడు రెట్టింపు అయింది.శ్మశానవాటికలకు గ్యాస్ సరఫరా తగ్గింపు నగరంలోని గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలలో కూడా ఇబ్బందులు మొదలయ్యాయి. నగరంలోని బేగంపేట, బోయిన్‌పల్లి, బోరబండ, పటాన్‌చెరులోని గ్యాస్ ఆధారిత శ్మశానవాటికలలో గ్యాస్ కొరత కారణంగా సమస్యలు తలెత్తుతున్నాయి. గురువారం రాంనగర్‌లోని సిఎన్‌జి స్టేషన్ వద్ద దాదాపు 2 కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి, ఆటోలు, క్యాబ్‌లు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. హైదరాబాద్‌లోని చాలా పెట్రోల్ పంపులు 'నో స్టాక్' బోర్డులను పెడతున్నాయి. దీని కారణంగా ఓలా, ఉబర్, ఆటో డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

▶▶ **నిజాం కళాశాల కోసం కట్టెల ట్రక్కు నిండా..** గ్యాస్ కొరత కారణంగా నగరంలోని హోటళ్లు, ఫంక్షన్ హాళ్లే కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు కూడా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో, విద్యార్థులకు ఆహారం విషయంలో ఇబ్బందులు తలెత్తకుండా చూసేందుకు, వంట కోసం ముందుగానే ట్రక్కు కట్టెలను నిజాం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆర్డర్ చేసినట్లు తెలిసింది.

# నూతన ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన

**చిట్యాల, నేటిధాత్రి:** జయ శంకర్ భూపాలపల్లి చిట్యాల మండల కేంద్రానికి నూతనంగా విచ్చేసిన చిట్యాల ఎస్ఐ సతీష్ ను శనివారం రోజున మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మరియు శ్రీ కోటంచ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ కమిటీ డైరెక్టర్ దొడ్డి కిష్టయ్య అతని వెంటకాంగ్రెస్ నాయకులు ఓ రం సమ్మయ్య తదితరులు ఉన్నారు.



# సంగారెడ్డి DRDA కార్యాలయంలో మెడికవర్ హాస్పిటల్

**పాటన్‌చేరు, నేటిధాత్రి:** సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిధిలోని ఔ=ణూ కార్యాలయంలో మెడికవర్ హాస్పిటల్ చందానగర్ ఆధ్వర్యంలో ఫ్రీ మెగా హెల్త్ క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు.ఈ ఆరోగ్య శిబిరాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీమతి ఎం. జ్యోతి గారు అధికారికంగా ప్రారంభించారు.



ఈ సందర్భంగామాట్లాడుతూ, ఉద్యోగులు ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, ఇలాంటి ఆరోగ్య శిబిరాలు ముందస్తు పరీక్షల ద్వారా వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.శిబిరంలో రక్తపోటు, షుగర్, సాధారణ ఆరోగ్య పరీక్షలు, వైద్యుల సలహాలు అందించగా, ఈకార్యక్రమంలో ఉద్యోగులు మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రీన్ స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం.

▶▶ న్యూరో ఫిజీషియన్ డాక్టర్.అమృత్ రెడ్డి, న్యూరో సర్జన్ డాక్టర్ శ్రీ చరణ్, యూరాలజీ డాక్టర్ రఫీ అజ్మల్

▶▶ ఆరోగ్యశ్రీలో న్యూరాలజీ,యురాలజీ వ్యాధులకు సేవలు

▶▶ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్యశ్రీ రావటం వరప్రదాయం



**నర్సంపేట, నేటిధాత్రి:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని గ్రీన్ స్టార్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ సేవలు ప్రారంభమయ్యాయి.శనివారం న్యూరాలజీ యూరాలజీ విభాగాలకు సంబంధించిన ఆరోగ్యశ్రీ సేవలను న్యూరాలజీ విభాగం డాక్టర్ అమృత్ రెడ్డి, డాక్టర్ శ్రీ చరణ్, యూరాలజీ విభాగం డాక్టర్ రఫీ అజ్మల్ గ్రీన్ స్టార్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ లెక్కల విద్యసాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూరో విభాగంలో రక్తం గడ్డకట్టడం, పక్షవాతం లాంటి జబ్బులకు,యురాలజీ విభాగంలో కిడ్నీలో రాళ్లు ఇన్ఫెక్షన్, మూత్ర సంబంధిత వ్యాధులు ఆరోగ్యశ్రీ లో వైద్య సేవలు వర్తిస్తాయని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గంలో ఆరోగ్యశ్రీలో ఈ విభాగాలు రావడం ఈ ప్రాంత పేద మధ్యతరగతి కుటుంబాలకు ఖరీదైన కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు.కార్యక్రమంలో జనరల్ సర్జన్ డాక్టర్ బాలరాజు, చెస్ట్ ఫిజీషియన్ డాక్టర్ రాహుల్ పడాల, రేడియాలజిస్ట్ డాక్టర్ హఫీజ్,ఆరోగ్య మిత్ర కుమార్,9 వార్డు కౌన్సిలర్ రాయిడి కీర్తి దుష్యంత్ రెడ్డి 10 వార్డు కౌన్సిలర్ హన్మకొండ శ్రీధర్,ఆసుపత్రి డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.





▶▶ **ఖరీదైన వైద్యం ఆరోగ్యశ్రీలో రావడం అదృష్టం..** మానవ శరీరంలో అతి ముఖ్యమైన న్యూరాలజీ మెదడుకు సంబంధించిన, యూరాలజీ కిడ్నీలకు సంబంధించిన వ్యాధులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతమైన నర్సంపేటకు రావడం ఎంతో అదృష్టమని పలువు ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రాల్లో ఆరోగ్యశ్రీ సేవలు అందుతున్న క్రమంలో నర్సంపేటలో అందడం వలన సకాలంలో వైద్యం అందుతుందని రోగులు తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News 15-03-2026 నేటిధాత్రి

# ప్రకృతి వనాల ద్వారా కాలుష్యాన్ని తగ్గించవచ్చు

▸▸ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ

▸▸మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీ లక్ష్మీ రామానంద్





**నర్సంపేట, నేటిధాత్రి:** పట్టణ ప్రకృతి వనాల ద్వారా పట్టణాల్లో కాలుష్యాన్ని తగ్గించి,ప్రజలకు స్వచ్ఛమైన గాలిని,ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మి రామానంద్ అన్నారు.యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్,ఫిల్టర్ బెడ్,పట్టణం ప్రకృతి వనాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్,వైస్ ఛైర్మన్ గంధం నరేందర్ గుప్తా కౌన్సిలర్స్ బీరం భరత్ రెడ్డి,బాణాల ప్రసన్న శ్రీనివాస్, అయూబ్ ఖాన్ లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ వీధి కుక్కలు, వాటి పిల్లుల జనాభాను శాస్త్రీయంగా నియంత్రించడానికి, రేబిస్ వ్యాధిని అరికట్టడానికి యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను త్వరలో నర్సంపేట పట్టణంలో ప్రారంభించబోతున్నామని తెలిపారు.జంతువులకు స్టెరిలైజేషన్ మరియు యాంటీ-రేబీస్ టీకాలు వేసి,తిరిగి అదే ప్రాంతంలో వదిలేయడం వలన జంతువుల సంక్షేమానికి,మానవ-జంతు సంఘర్షణలను తగ్గించడానికి ఉత్తమ మార్గం అని అన్నారు.వేసవి కాలంలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలందరికీ తాగునీరు అందించడానికి మున్సిపల్ యంత్రాంగంతో తగిన చర్యలు తీసుకుంటున్నామని,నీటి ఎద్దడి తలెత్తకుండా ముందుగానే ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు.

# పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఎజెండా

**మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్.**





**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన ఎజెండా అని మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్ తెలిపారు. మున్సిపాలిటీలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్ పర్సన్ పెండం శ్రీలక్ష్మీ రామానంద్, వైస్ ఛైర్మన్ గంధం నరేందర్,స్థానిక వార్డు కౌన్సిలర్ శ్రీరామోజు రోజా రాణితో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో అదే వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్యం,వీధి దీపాలు,మెరుగైన రోడ్లకై,మరియు డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి పట్టణ రూపురేఖలను మారుస్తామన్నారు.వార్డు కౌన్సిలర్స్, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పని చేయాలని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కౌన్సిలర్ ఎలుకంటి విజయ్,17వ కౌన్సిలర్ అయూబ్ ఖాన్,కాంగ్రెస్ నాయకులు బైరి మురళి, బైరి కృష్ణ,శివ,తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళా వైస్ చైర్మన్‌కు అవమానం జరిగింది

▸▸ప్రోటోకాల్ పాటించని కమిషనర్ పై కలెక్టర్ కు పిర్యాదు చేస్తాం

▸▸ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీలో దళిత మహిళా వైస్ చైర్మన్‌కు అవమానం జరిగిందంటూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకు శంకర్ మాదిగ తీవ్రంగా మండిపడ్డారు.శుక్రవారం నిర్వహించిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో ప్రోటోకాల్‌ను పాటించకుండా వైస్ చైర్మన్‌ను వేదికపైకి ఆహ్వానించకపోవడం వివక్షకు నిదర్శనమని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఏకు శంకర్ మాదిగ మాట్లాడుతూ ప్రజల ఓట్లతో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వడం అధికారుల బాధ్యత అని అన్నారు.ముఖ్యంగా దళిత మహిళగా ఉన్న వైస్ చైర్మన్‌ను వేదికపైకి పిలవకపోవడం తీవ్ర అవమానకరమైన చర్యగా ఆయన అభివర్ణించారు.స్థానిక ఎమ్మెల్యే కుట్రపూరితంగానే ఎలా చేశారని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు.మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్‌ను పూర్తిగా విస్మరించి కార్యక్రమాన్ని నిర్వహించడం సరికాదని ఆయన అన్నారు.అధికారిక కార్యక్రమాల్లో చైర్మన్,వైస్ చైర్మన్ సహా అన్ని ప్రజాప్రతినిధులను గౌరవప్రదంగా ఆహ్వానించడం విధిగా ఉండాలని తెలిపారు. ఈ ఘటనకు మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని,వెంటనే దీనిపై వివరణ ఇవ్వాలని ఏకు శంకర్ మాదిగ డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ చట్టం ప్రకారం వైస్ చైర్మన్ కు కచ్చితంగా స్థానం కల్పించాలని,కావాలని పిలవలేదా లేక వివక్షత చూపిస్తున్నారా అని ప్రశ్నించారు.బాధ్యులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కూడా కోరారు.దళిత మహిళా నాయకురాలిని అవమానించే విధంగా జరిగిన ఈ ఘటనపై దళిత సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయని తెలిపారు.మున్సిపల్ కమిషనర్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో జిల్లా కలెక్టర్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసి తదుపరి చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.ప్రజాప్రతినిధుల గౌరవాన్ని కాపాడడం అధికారుల బాధ్యత అని, ఇకపై ప్రోటోకాల్‌ను తప్పకుండా పాటించాలని సూచించారు.

# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు

▸▸సామాజిక న్యాయం సమర్థవంతమైన పరిపాలన జనసేన తోనే సాధ్యం

▸▸కనకదుర్గ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ

▸▸వర్ధన్నపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బర్ల శివ



**అయినవోలు, నేటిధాత్రి:** జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు.
జనసేన పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ బర్ల శివ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణతో
పాటు వర్ధన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపన నుంచి ప్రజల సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తోందని తెలిపారు. పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి ఉపయోగపడే విధంగా పని చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు.అనంతరం వర్ధన్నపేట ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను మరియు పున్నేలు క్రాస్ రోడ్ వద్ద గల కనకదుర్గ వృద్ధాశ్రమంలో వృద్ధులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని పండ్లు పంపిణీ చేశారు. వృద్ధులు సంతోషంగా ఉండి చికిత్స పొందుతున్న రోగులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల నాయకులు కొత్తూరు అంజి, తుల శ్రావణ్ కుమార్, ఆంజనేయులు పాల్గొన్నారు. అలాగే పర్వతగిరి మండల నాయకులు సంపత్, శివ వందిత్, ఆనంద్ హాజరయ్యారు. జనసేన పార్టీ కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రశాంత వాతావరణంలో పదవతరగతి పరీక్షలు



**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలో పదవతరగతి వార్షిక పరీక్షలు శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి.రెండు పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పరీక్ష లకు విద్యార్థులు భారీగా హాజరయ్యారు. బాలికలకు మండలంలో పరీక్ష కేంద్రాలు రెండు ఉండగా ఎం జె పి (బాలుర) 184 మంది బాలికల హై స్కూల్లో 140 మంది మొత్తం విద్యార్థులు 324 పరీక్షలు రాశారు.పరీక్ష లు సజావుగా నిర్వహించేందుకు విద్యాశాఖ అధికా రులు ప్రత్యేక ఏర్పాట్లు చేశా రు. పరీక్ష ప్రారంభానికి ముం దు విద్యార్థుల హాల్ టికెట్లను పరిశీలించి అనంతరం కేంద్రా ల్లోకి అనుమతించారు. ఎలాం టి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా స్థానిక ఎస్సై జక్కుల పరమేష్ ఆధ్వర్యంలో పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు.అధికారుల పర్యవేక్షణలో విద్యార్థులు ప్రశాంత వాతా వరణంలో పరీక్షలు రాయ డంతో తొలి రోజు పదవ తరగతి పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా ముగిశాయి. అధికారులు పరీక్షల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు

# మస్జిద్ షాషత్-ఎ-ఇస్లాం వద్ద లైలతుల్ ఖదర్ శోధన ర్యాలీ

▸▸తెలంగాణ నియోజకవర్గానికి చెందిన అమీర్, ముహమ్మద్ అజారుద్దీన్ ప్రసంగించారు.





**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్, స్థానిక 'జమాత్-ఎ-ఇస్లామీ హింద్' (జహీరాబాద్ ఉత్తర విభాగం) సహాయ అమీర్ మహమ్మద్ షాబాజుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం, మార్చి 12వ తేదీన మూడవ దశలోని రెండవ బేసి రాత్రి సందర్భంగా అమీర్ మహమ్మద్ ఖైజర్ ఘౌరీ నాయకత్వంలో జహీరాబాద్‌లోని ఖాన్ మొహల్లా, లతీఫ్ రోజ్ వద్ద ఉన్న 'మస్జిద్
షాతియా ఇస్లాం'లో ఒక సమావేశం నిర్వహించబడింది.రమదాన్ మాసంలో అనేక అవకాశాలు అందుబాటులో ఉంటాయి, కాబట్టి వాటిని పూర్తిగా సద్వినియోగం చేసుకోండి. ముహమ్మద్ రెహాన్ ఖురాన్ పాఠాన్ని బోధించారు. స్థానిక 'సాదాత్' సహాయ అమీర్ అయిన ఖ్వాజా నిజాముద్దీన్, 'కలిమా తయ్యిబా' సందేశంపై సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. జిల్లానిర్వాహకులు సంగారెడ్డి సబీహుద్దీన్ ప్రసంగించారు, సుల్తాన్ ఆజం హదీసులపై ఉపన్యాసం ఇచ్చారు. మహిళల కోసం ఒక కవితా పఠనం కూడా జరిగింది. సయ్యద్ అజహరుద్దీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సంగారెడ్డి పశ్చిమ జిల్లా సహాయ నాజిమ్ ముహమ్మద్ మొయినుద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు. పురుషులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, మూడవ బేసి రాత్రి కార్యక్రమం శనివారం నాడు నిర్వహించబడుతుందని, దీనిని హైదరాబాద్‌లోని మురాద్ నగర్ 'షూరా' సభ్యులు శ్రీ ముహమ్మద్ అబ్దుల్ మాలిక్ దావూది ఉద్దేశించి ప్రసంగిస్తారని ప్రకటించారు,

# భద్రాచల రామయ్యకు గోటి తలంబ్రాలు అందచేసిన శ్రీ రామదాసు సేవ సమితి



**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మారావుపేట నుండి శుక్రవారం భద్రాచలం గోటి తలంబ్రాలను తీసుకెళ్లిన శ్రీ రామదాసు సేవ సమితి ఆకుల సుభాష్ ఆధ్వర్యంలో ఆలయ ఏ ఈ ఓ శ్రవణ్ కుమార్ కి అందించడం జరిగిందని.భూపాలపల్లి జిల్లా తో పాటు హన్మకొండ ములుగు జిల్లా సేవ సమితి సభ్యులు సుమారు 150 మంది ఈ తలంబ్రాల అప్పగింత కార్యక్రమంలో పాల్గొన్నారని ఉమ్మడి జిల్లా బాధ్యులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.తనీషా మందిరం నుండి భద్రాచలం పుర విధులలో రామ నామ స్మరణ తో శోభయాత్రగా వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణ సీతమ్మకు చీర సారె పూలు పండ్లు రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పించారన్నారు ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా బాధ్యులు బెనికి రాజేందర్ ఆకుల దామోదర్ కురిమిళ్ల తిరుపతి దూలం శంకర్ పనికేల వసంత జీడీ స్వర్ణలత కేశెట్టి స్వామి ములుగు జిల్లా బాధ్యులు సకినాల వజ్ర రఘు ఆవుల సుశీల హన్మకొండ జిల్లా బాధ్యులు నాయిని సుమలత నాగరాజు నిలబోయిన రజిత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనలో ప్రజలకు అందుబాటులో ప్రజా ప్రతినిధుకు



**మేడ్చల్, నేటిధాత్రి:** ప్రజా పాలనలో ప్రజలకు అందుబాటులో ఉంటామని చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి అన్నారు. ఆలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని మురహరిపల్లి 13 వ వార్డులో ఉన్న నర్సరీని చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి కౌన్సిల్ సభ్యులతో కలిసి శుభ్రపరచి వచ్చే వర్షాకాలానికి మొక్కలు నాటుటకు సిద్ధం చేయటానికి శుభ్రపరచడానికి పనులు చేపట్టారు. ఆమె మాట్లాడుతూ వచ్చే వర్ష కాలం లో వర్షాలు మొదలు అవ్వగానే మొక్కలు నాటడానికి సిద్ధంగా ఉండాలని సిబ్బంది కి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చంద్ర శేఖర్, కౌన్సిల్ సభ్యులు హనుమాన్ దాస్, గురకల దీపిక, ఏల్లు దీపిక, యూసుఫ్ బాబా, హాపవత్ వెంకటేష్, పట్టణ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంలో మున్సిపాలిటీ కి మంచి పేరు తేవాలి



**మేడ్చల్, నేటిధాత్రి:** పారిశుధ్యంలో మున్సిపాలిటీ కి మంచి పేరు తీసుకు రావాలని చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి మున్సిపల్ కార్యాలయంలో మహిళ పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేసి , వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి మాట్లాడుతూ మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేస్తూ పారిశుధ్య కార్యక్రమాలు మంచిగా చేసి, మున్సిపాలిటీ కి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ చంద్ర శేఖర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన ఎస్సైని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** నూతనంగా రేగొండ ఎస్సైగా సుధాకర్ బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బొకే ఇచ్చి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో రేగొండ మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ-రవి,మాజీ ఎంపిటిసి పట్టెం శంకర్,రంగయ్యపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్,దమ్మన్నపేట ఉపసర్పంచ్,గ్రామ శాఖ అధ్యక్షులు చుక్క జనార్దన్, నడిపెల్లి చక్రిదర్ రావు, ఎండి షాబిర్, నువ్వు నూనె రాజ్ కుమార్,కాంగ్రెస్ యూత్ నాయకులు కొమురాజు భాస్కర్,పున్నం సాయి తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వాదించిన ఉప సర్పంచ్.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండల కేంద్రానికి చెందిన మేడిపల్లిలి సరళ ,రాజు దంపతుల పుత్రిక అయిన చందన వివాహముశివాజీ వివాహము న కు హాజరైనూతన దంపతులను ఆశీర్వదించిన చిట్యాల ఉప సర్పంచి,బిజెపి చిట్యాల మండలాధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ బీజేపీ జిల్లా నాయకులులి పెరుమల రాజు గుండ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు

# 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రంలో ఉన్న సౌకర్యాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షా హాళ్లను సందర్శించి, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అవసరమైన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, విద్యుత్, పరిశుభ్రత, భద్రత వంటి మౌలిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.పరీక్షలు పారదర్శకంగా, ఎటువంటి అవకతవకలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఈ తనిఖీలో విద్యాశాఖ అధికారి రాజేందర్, పరీక్షా కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా కిట్ల పంపిణీ



**మేడ్చల్, నేటిధాత్రి:** రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తూంకుంటలో రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని మజీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ బాబా గారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజనాల శ్రీధర్ రెడ్డితో కలసి ప్రభుత్వం తరఫున ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న 'రంజాన్ తోఫా'దుస్తుల కిట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ నెల ముస్లింలకు అత్యంత పవిత్రమైనదని, ఉపవాస దీక్షలు, ప్రార్థనలు, దానధర్మాలతో ఈ నెలను ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదరుల పట్ల ప్రత్యేక శ్రద్ధతో రంజాన్ తోఫా కిట్లను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ అమజాద్ ఖాన్, అప్సర్ బేగ్, షేక్ నవాబ్, తహేర్, అన్వర్ బేగ్, మున్వర్ బేగ్, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కాన్పులో నాలుగు మేక పిల్లల జననం



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం కాన్కూర్ గ్రామంలో యాదన వేణి మల్లేష్ యజమాని యొక్క మేక ఒకే కాన్పులో 4 మేక పిల్లలకు జన్మనిచ్చింది. ఈ విశేషమైన జననంలో పుట్టిన నాలుగు పిల్లలు అందులో 2 మగవి,2ఆడవి,తల్లి మేక, పిల్లలు ఆరోగ్యంగా ఉండడం విశేషం.సాధారణంగా మేకలు ఒకటి లేదా రెండు పిల్లలకు జన్మిస్తుంటాయి.కొన్నిసార్లు మూడు పిల్లలు కూడా పుడతాయి.కానీ ఒకే కాన్పులో నాలుగు మేక పిల్లలు జన్మించడంతో ఆ యజమాని సంతోషం వ్యక్తం చేశారు.

# పటాన్‌చెరులో జంట హత్యల కలకలం వాచ్‌మెన్ దంపతుల దారుణ హత్య




**పాటన్‌చేరు, నేటిధాత్రి:** హైదరాబాద్ శివారు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవన వాచ్‌మెన్ దంపతులను కొందరు దుండగులు దారుణంగా హత్య చేశారు. పటాన్‌చెరులో వాచ్‌మెన్ దంపతుల దారుణ హత్య హైదరాబాద్ శివారు పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. ఇంద్రేశం



మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవన వాచ్‌మెన్ దంపతులను కొందరు దుండగులు దారుణంగా హత్య చేశారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గురుడు మండలం దొంగచింత తండాకు చెందిన దంపతులు సోమ్లా దశరథ్ (50), మాన్యమ్మ (45) కొంతకాలం కింద జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వచ్చారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని సిటిజెన్ కాలనీ సమీపంలో నిర్మాణంలో ఉన్న భవనానికి వాచ్‌మెన్‌గా పనిలో చేరారు. అక్కడే నిర్మాణంలో ఉన్న భవనం దగ్గరే ఉంటున్నారు. ఈ క్రమంలో శనివారం ఉదయం పనికి వచ్చిన భవన నిర్మాణ సిబ్బంది.. వాచ్‌మెన్ దంపతులను దారుణంగా హత్య చేసినట్లుగా గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. అక్కడకు చేరుకున్న పోలీసులు.. ఘటనాస్థలిని క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్ టీమ్ సహాయంతో దర్యాప్తు చేపట్టారు.



# అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తుమ్మలపల్లి సర్పంచ్



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండలంలోని తుమ్మలపల్లి గ్రామపంచాయతీ కుడు సంఘం గ్రామ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధికి ఎంతో ముఖ్యమైన రోడ్డు పనులను ఘనంగా సర్పంచ్ నాజియా అంజూమ్ షైక్ సోహైల్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో కలిసి నూతనంగా రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ. గ్రామ ప్రజలకు



సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ పనులకు శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు తనవంతుగా ప్రత్యేక చొరవ తీసుకొని రోడ్డు పనుల కోసం మొరం ఏపియించడం, గ్రామంలోని పలు వీధులలో విద్యుత్తులైట్లను వేయించానని తెలిపారు.అదేవిధంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధతను గ్రామ ప్రజలు అభినందించారు.గ్రామంలోని ప్రతి గల్లీ, ప్రతి వీధికి మెరుగైన నూతనంగా రోడ్లు అందించడం తమ ప్రధాన లక్ష్యమని సర్పంచ్ అన్నారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని సర్పంచ్‌హామీ ఇచ్చారు.

# మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

▸▸నల్గొండ సెట్విన్ కేంద్రంలో మైనార్టీ మహిళలకు కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ ▸▸మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**జహీరాబాద్, నేటిధాత్రి:** నల్గొండ, మహిళల ఆర్థికాభివృద్ధి మరియు సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మైనార్టీ మహిళలకు, రాష్ట్ర సెట్విన్




కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డితో కలిసి ఆయన సర్టిఫికెట్లు, కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కుటుంబం, సమాజం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా తగిన ప్రోత్సాహం అందిస్తూ, ప్రతి మహిళా లబ్ధి పొందేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ, నల్గొండ సెట్విన్ కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. భవిష్యత్తులో ఇక్కడ మరిన్ని వసతులు కల్పించి, నిరుద్యోగ యువతకు, మహిళలకు ఉపాధి మార్గాలను మెరుగుపరుస్తామని చెప్పారు.అనంతరం శిక్షణ పొందిన మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కింద కుట్టు మిషన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్,సెట్విన్ ఎం.డి.సురేందర్ రెడ్డి,సెట్విన్ శిక్షణ సిబ్బంది, ఇతర ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కొరికిశాల గ్రామంలో బావి ప్రమాదం ముగ్గురు మృతి





**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** మండలంలోని కొరికిశాల గ్రామంలో ప్రమాదం సంభవించి బావిలో ముగ్గురు మృతి చెందడంతో కొరికిశాల, పిడిసిల్ల గ్రామాలలో విషాదఛాయలు అలుముకున్నాయి.

స్థానికులు అందించిన సమాచారం మేరకు. మొగుళ్ళపల్లి మండలంలోని కోరిక శాల గ్రామంలో రైతులు సుకినే దేవరావు, సుకినే మోహన్ రావు ఇద్దరు అన్నదమ్ములు కాగా తమకు ఉ



న్నటువంటి వ్యవసాయ భూమిలో. వ్యవసాయం సాగుచేసేందుకు వారికి ఉన్నటువంటి బావిలో నీరు లేకపోవడంతో బావిలోన పుటిక తీసేందుకు క్రెన్ సహాయంతో శనివారం పూటికతీస్తున్న క్రమంలో బావిలో ఉన్నటువంటి పెద్ద గుంగ్రని రాయి ఉండగా దానిని క్రేన్ సహాయంతో పైకి తీసే ప్రయత్నంలో క్రెన్ పైన ఉన్నటువంటి సూకినే దేవరావు,( 48 ) బండారి అభిలాష్(15) సరిగోమ్ముల పైడయ్య (53) సుకినే మోహన్ రావు క్రెన్ పైన నిల్చుని ఉన్నారని. బావిలోపల ఉన్న గుంగ్రని రాయి బలమైనది కావడంతో దానిని తీస్తున్న క్రమంలో. క్రెన్ తో పాటు దానివద్ద ఉన్న వారు మొత్తం బావిలో పడడంతో సుకిన దేవరావు, బండారి అభిలాష్, సరిగోమ్ముల పైడయ్య అక్కడికక్కడే మృతి చెందగా. సుకిన మోహన్ రావు కు తీవ్ర గాయాలై బావిలో ఆర్తనాదాలు చేయగా చుట్టుప్రక్కల ఉన్నవారు



అక్కడికి చేరుకొని మొగుళ్లపల్లి పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన మొగుళ్ళపల్లి ఎస్సై ముప్పు సురేష్ పోలీస్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని తీవ్ర గాయాలతో రోదిస్తున్న సుఖినే మోహన్రావును అంబులెన్స్ లో చిట్యాల సివిల్ ఆస్పత్రికి తరలించారు. మృతుడు బండారి అభిలాష్ పదవ తరగతి విద్యార్థికాగా శనివారం ఉదయం ఎస్ఎస్ సి పరీక్షలు జరగగా పరీక్షకు హాజరై స్వగ్రామం కొరికిశాలకు చేరుకొని బావిలో పూర్తిగా తీస్తున్న ప్రదేశానికి వెళ్లి క్రేన్ వద్ద చూస్తున్న క్రమంలో ప్రమాదం సంభవించడంతో ప్రమాదంలో అభిలాష్ మృతి చెందగా తండ్రి గొర్ల కాపరి,

తల్లి అంగన్వాడి టీచర్ అభిలాష్ మరణ వార్తతో రోదనలు చేయడంతో గ్రామస్తులు తోటి విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు. ఇదే మండలంలోని పిడిసిల్ల గ్రామానికి చెందిన సరిగోమ్ముల పైడయ్య భావి వద్దకు రోజువారీ కూలిగా పనికి వచ్చి ప్రమాదంలో మృత్యువాత పడ్డాడు. ఘటన స్థలానికి చిట్యాల సిఐ మల్లేష్ ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించి , పోలీస్ సిబ్బందితో మృతదేహాలను బయటకు తీసి చిట్యాల సివిల్ ఆస్పత్రిలోని మార్చురీకి తరలించారు.



# తోటి సహచర ఉపాధ్యాయుని మృతి పట్ల ప్రగాఢ సానుభూతి

▸▸హలావత్ శంకర్ కుటుంబానికి అర్థిక సహాయం లక్ష రూపాయల చెక్కుఅందజేత.

**మహబూబాబాద్, నేటిధాత్రి:** పి ఆర్ టి యు టి ఎస్ మహబుబాబాద్ జిల్లా శాఖ మాజీ అధ్యక్షులు సంకా బద్రి నారాయణ ఆధ్వర్యంలో ఇటీవల పరమపదించిన ఉపాధ్యాయుడు పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు హలావత్ శంకర్ కుటుంబానికి పి ఆర్ టి యు ఎమ్ ఎల్ సి శ్రీ పాల్ రెడ్డి ఆదేశాల మేరకు సంఘ క్రియాశీల సభ్యత్వ నిధి నుండి ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. మరణించిన సభ్యుల కుటుంబానికి సహాయం



చేయడం తమ భాధ్యత అని సంకా బద్రి నారాయణ తెలిపారు. శంకర్ మరణం సంఘానికి తీరని లోటని అయన అన్నారు. ఈ సందర్భంగా శంకర్ కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలియ జేసారు. ఈ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి,రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు దామోదర్ రెడ్డి బిక్షంగౌడ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల శాఖ అద్యక్షులు భుక్య రామోజీ నాయక్,గుగులోత్ బొజన్, బానోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వాయిదాల చెల్లింపులో వివాదం కర్రలతో కొట్టుకున్న డ్వాక్రా గ్రూప్ మహిళలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** బ్యాంకు నుంచి తీసుకున్న రుణం వాయిదా చెల్లింపు విషయంలో తలెత్తిన వివాదం చిలికి చిలికి గాలివానలా మారి డ్వాక్రా ( డిడబ్ల్యూఏ సి ఆర్ ఏ ) గ్రూప్ మహిళల మధ్య కర్రలతో కొట్టుకునే వరకు వెళ్లింది. సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్గా మారింది. జోగిపేటలో ఓ మహిళా సంఘం బ్యాంకు నుంచి రుణం తీసుకోగా రుణవాయిదాల చెల్లింపు విషయంలో సభ్యుల మధ్య వివాదం తలెత్తింది. సక్రమంగా వాయిదాలు చెల్లించకపోవడం వల్ల గ్రూప్ మొత్తం డిఫాల్ట్ అయ్యే ప్రమాదంతో పాటు మిగిలిన సభ్యులపై కూడా ఆ భారం పడుతోందని ఈ విషయంలో సభ్యుల మధ్య ఇవాళ వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో ఆగ్రహంతో రగిలిపోయిన సభ్యులు కర్రలతో దాడి చేసుకున్నారు. ఈ ఘటనలో ఆరుగురు మహిళలకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు వారిని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పరీక్షలు అంటే భయం కాదు.



▸▸మీ ప్రతిభను నిరూపించుకునే గొప్ప అవకాశం

▸▸కాంగ్రెస్ ఎక్స్ మాజీ యూత్ ప్రెసిడెంట్ జహీరాబాద్ మండల్ హోలియా యం. రాములు

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్,నియోజకవర్గ పట్టణ పరిధిలోని ఎక్స్ కాంగ్రెస్ మాజీ యూత్ ప్రెసిడెంట్ జహీరాబాద్ మండల్ హోలియా దాసరి మేకలి రాములు మాట్లాడుతూ.. జరుగుతున్న పదో తరగతి పరీక్షలు, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగండి. మీరు కష్టపడి చదివిన శ్రమ తప్పకుండా మంచి ఫలితాలను అందిస్తుంది. ధైర్యంగా పరీక్షలు రాసి మీ తల్లిదండ్రులకు, గురువులకు గర్వకారణం కావాలి. రాస్తున్న పరీక్షలు ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడి చదివి తుది పరీక్షలు రాస్తున్న పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులు భావి తరాలకు స్ఫూర్తిగా మీరూ ఎలాంటి ఒత్తిడి, భయాం దోంళనకు లోను కాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ తల్లిదండ్రులకు, మీ ఉపాధ్యా యులకు, మీ పాఠశాలకు, మీ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థు లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు ఆల్ ది బెస్ట్ అని తెలిపారు.

# ఇంటికే భద్రాద్రి కళ్యాణ తలంబ్రాలు

**ముందస్తు బుకింగ్‌తో అధికారుల ఏర్పాట్లు**

**అన్‌లైన్ బుకింగ్ ద్వారా అందుబాటులో సేవలు**

**భద్రాచలం, నేటిధాత్రి:** తెలుగు రాష్ట్రాల్లో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే పండుగలలో శ్రీరామనవమి ప్రధానమైనది. 'దక్షిణ అయోధ్య'గా ప్రసిద్ధి చెందిన భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో నిర్వహించే కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఒక ప్రత్యేకత ఉంది. ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి రోజున నిర్వహించే ఈ వార్షిక కళ్యాణ వేడుకను కళ్లారా వీక్షించేందుకు దేశ విదేశాల నుండి లక్షలాది మంది భక్తులు తరలివస్తుంటారు. రామదాసు కీర్తనలతో మార్మోగే భద్రాద్రి గిరులు, గోదావరి నది తీరాన జరిగే ఈ అద్భుత ఘట్టం భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగిస్తుంది. ఈ ఏడాది మార్చి 19న ప్రారంభమయ్యే బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 2 వరకు వైభవంగా సాగనున్నాయి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆలయ అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యంగా ఈసారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా వీక్షించాలనుకునే భక్తుల కోసం టికెట్ బుకింగ్ , రాలేని భక్తుల కోసం ఇంటికే తలంబ్రాలను పంపే వినూత్న ఏర్పాట్లు కూడా సిద్ధమయ్యాయి. ఈ మహోత్సవంలో అత్యంత ముఖ్యమైన శ్రీ సీతారాముల వార్షిక కళ్యాణం మార్చి 27న జరగనుండగా, మరుసటి రోజు అనగా మార్చి 28న శ్రీరాముడి పట్టాభిషేక మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించబడుతుంది. భక్తులు ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా వీక్షించడానికి ఆలయ అధికారులు ప్రత్యేక సెక్టార్లను ఏర్పాటు చేశారు. ఇందుకోసం భక్తులు భద్రాచలం దేవస్థానం అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో టికెట్లు బుక్ చేసుకోవచ్చు. వెబ్‌సైట్ హోమ్ పేజీలోని 'శ్రీరామనవమి టికెట' లింక్‌పై క్లిక్ చేసి, తమకు నచ్చిన కళ్యాణం లేదా పట్టాభిషేకం సెక్టార్‌ను ఎంచుకుని నిర్ణయించిన ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ సదుపాయం లేని వారు మార్చి 15 నుంచి భద్రాచలం రామాలయ ప్రధాన కౌంటర్, తానీషా కళ్యాణ మండపం, గోదావరి బ్రిడ్జి వద్ద ఉన్న దేవస్థానం విచారణ విభాగం లేదా భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం ద్వారా నేరుగా టికెట్లు పొందవచ్చు.దూర ప్రాంతాల్లో ఉండి భద్రాచలానికి రాలేని భక్తుల కోసం కూడా అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ. 5,000 లేదా రూ. 1,116 టికెట్లు బుక్ చేసుకుంటే, వారి గోత్ర నామాలతో ఆలయంలో కళ్యాణం నిర్వహిస్తారు. అంతేకాకుండా, స్వామివారి ముత్యాల తలంబ్రాలను భక్తుల ఇళ్లకే చేర్చేందుకు ఎుఊఖిఅ లాజిస్టిక్స్ విభాగం ప్రత్యేక సేవలను అందిస్తోంది. రూ. 151 చెల్లించి సవిప ఆర్టీసీ కౌంటర్లలో లేదా ఆన్‌లైన్ ద్వారా తలంబ్రాలను బుక్ చేసుకుంటే, ఉత్సవాల అనంతరం వాటిని ఇంటికే డెలివరీ చేస్తారు. ఈ ఏడాది సుమారు 5 లక్షల ముత్యాల తలంబ్రాల ప్యాకెట్లు, 2 లక్షల చిన్న లడ్డూలు , 3 వేలకు పైగా మహా లడ్డూలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థలు వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సు సర్వీసులను కూడా అందుబాటులోకి తెచ్చాయి.

# పాతబస్తీలో యువకుడి అదృశ్యం విషాదాంతం

**పాడుబడ్డ బావిలో కుళ్లిన స్థితిలో శవం స్వాధీనం**

**హైదరాబాద్, నేటిధాత్రి:** పాతబస్తీలో కలకలం రేపిన యువకుడి అదృశ్యం విషాదాంతమైంది. పది రోజులుగా ఆచూకీ లేని యువకుడు ఓ పాడుబడిన బావిలో శవమై తేలడంతో స్థానికంగా భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో పెరుగుతున్న నేరాలు, అనుమానాస్పద మరణాల నేపథ్యంలో ఈ ఘటన పోలీసులకు సవాలుగా మారింది. హైదరాబాద్‌లోని ఛత్రినాక పోలీస్ స్టేషన్ పరిధిలో గౌతమ్ కుమార్ (20) అనే యువకుడు గత కొన్ని రోజులుగా కనిపించకుండా పోయాడు. మార్చి 4వ తేదీన ఇంటి నుంచి వెళ్లిన గౌతమ్ తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినప్పటికీ ఎలాంటి ఆచూకీ లభించలేదు.అయితే.. మార్చి 13వ తేదీ రాత్రి రాజన్న బావి సవిపంలోని 'పులమ్మ బావి' నుంచి తీవ్రమైన దుర్వాసన వస్తుండటాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు బావిలో చూడగా ఒక మృతదేహం కనిపించింది. ట్యాంక్ బండ్ శివ బృందం సహాయంతో మృతదేహాన్ని వెలికితీయగా.. అది గుర్తుపట్టలేనంతగా కుళ్లిపోయి, అస్థిపంజరంలా మారిపోయింది.మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు అది అదృశ్యమైన గౌతమ్ కుమార్‌దిగా ప్రాథమికంగా గుర్తించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారుజ పది రోజుల పాటు యువకుడు ఎక్కడ ఉన్నాడు..? ఎవరైనా హత్య చేసి బావిలో పడేశారా లేక ఆత్మహత్య చేసుకున్నాడా..? అనే కోణాల్లో పోలీసులు లోతైన దర్యాప్తు చేస్తున్నారు. సంఘటనా స్థలంలో లభించిన ఆధారాలను ఫోరెన్సిక్ బృందం పరిశీలిస్తోంది. ప్రస్తుతం ఈ ఘటన పాతబస్తీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

FOLLOW US neti_dhatri | WATCH US Netidhatri TV | FOLLOW US netidhatri | FOLLOW US Netidhatri News | 15-03-2026 | నేటిధాత్రి

# "డిఎం అండ్ హెచ్ఓ" ల దారుణాలు? ఎపిసోడ్-3



# ఆరోగ్య శాఖలో అధికారుల అవినీతి కంపు?

## ఉమా గౌరీ ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని మరి వసూళ్లు?

### మేడ్చల్ మాల్కాజ్‌గిరి "డిఎం అండ్ హెచ్ ఓ" ఉమా గౌరీ మీద వస్తున్న ఆరోపణల మీద దర్యాప్తు చెయ్యకపోతే తప్పుడు సంకేతాలు వెళ్లొచ్చు?




## ఇప్పటికైనా మంత్రి స్పందించకపోతే మొదటికే మోసం రావొచ్చు?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888



## మంత్రులకు అసలే అచ్చిరాని ఆరోగ్య శాఖ?

- అధికారులు చేసే అవినీతి మంత్రులకు అంటుకొని పదవులు పోయినవారున్నారు?
- ఒక్కసారి ఆరోగ్య శాఖ మంత్రిగా పనిచేస్తే రాజకీయం అవుట్ అయిన మంత్రులున్నారు?
- మంత్రి దామోదర రాజ నర్సింహ మెతక వైఖరి అధికారులు అలుసుగా తీసుకుంటున్నారు?
- రాష్ట్ర స్థాయి నుంచి కింది స్థాయి దాకా అవినీతి భోజ్యం చేస్తున్నారు?
- ఆరోగ్య శాఖలో అవినీతి కంపు నింపు తున్నారు?




## వైద్య శాఖలో కొందరు అధికారుల ఇష్టారాజ్యం?

## ఆపరేషన్ ఆపేసి.. ఆసుపత్రి సీజ్ చేసి!?

## మంత్రి మంచితనం అలుసుగా తీసుకుంటున్న ఉన్నతాధికారులు?

- అవినీతి బండారాలు బైటకు రాకుండా జాగ్రత్త పడుతున్న అధికారులు?
- ఆసుపత్రులను ఇబ్బంది పెడుతున్న "డిఎం అండ్ హెచ్ఓ"లు?
- "మేడ్చల్ మల్కాజిగిరి "డి ఎం అండ్ హెచ్ ఓ" మీద లెక్క లేనన్ని ఆరోపణలు?
- ప్రభుత్వ వైద్యుల నుంచి మొదలు ప్రైవేట్ ఆసుపత్రులను వేధించుకు తింటున్నట్లు విమర్శలు?
- ఉమా గౌరీ బాధితులు వందల్లో ఉన్నట్లు సమాచారాలు?
- ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి లక్షల్లో వసూళ్లు?
- లంచం ఇవ్వకుంటే వెంటనే ఆగమేఘాల మీద ఆసుపత్రులు సీజ్?
- ఎలాంటి కారణం లేకున్నా లక్షలు సమర్పించుకోవాల్సిందే?
- అనవసరంగా మంత్రి అపఖ్యాతి మూట గట్టుకోవాల్సి రావొచ్చు?

## దమ్మాయిగూడ సత్యనారాయణ కాలనీలో ఆరు లక్షలు ఇచ్చాను?




## "ఉమా గౌరీ మాయలు.. అనుచరుల లీలలు?

హైదరాబాద్, నేటిధాత్రి:

పుండుకు ఆదిలోనే మందు వేయాలి. లేకుంటే అది వ్రణమైతుంది. శరీరాన్ని తింటుంది. అవినీతి కూడా అంతే. ఆదిలోనే దానిని తుంచేయకపోతు సమాజాన్ని తింటుంది. వ్యవస్ధను నాశనం చేస్తుంది. ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎలాంటి సంబంధం లేకపోయినా పాలక పెద్దల రాజకీయంతో ఆడుకుంటుంది. ఇక్కడ సరిగ్గా అదే జరుగుతుందన్న అనమానం వ్యక్తమౌతోంది. తెలంగాణలో వైద్య ఆరోగ్య శాఖలో కొంత మంది అదికారు ల మూలంగా మంత్రి దామోదర రాజనర్సింహ పేరు అపఖ్యాతి పాలౌతుందన్న మాటలు వినిస్తోంది. సహజంగా మంత్రి దామోదర రాజనర్సింహ అత్యంత సౌమ్యుడు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా, ఇప్పుడైనా ఎలాంటి వివాదాలు లేకుండా, రాకుండా తన పని తాను చేసుకుపోయే మంత్రి. అలాంటి ఆయన నిర్వహిస్తున్న శాఖలో కొంత మంది అధికారులు ఆరోగ్య శాఖను భ్రష్టుపట్టిసున్నారు. వైద్యశాఖను అవినీతి కంపులో కూరుకుపోయేలా చేస్తున్నారు. నిజానికి వైద్య శాఖ అంటేనే ఎంతో మందికి గౌరవం వుంటుంది. వైద్యులంటే ఎంతో నమ్మకం వుంటుంది. వైద్యులను చూస్తే మొక్కబుద్ధవుతుంది. ఏ వ్యవస్ధలోనైనా సరే చీడపురుగులు వుంటారు. అలాగే వైద్యశాఖలోనూ వుంటారు. అలాంటి చీడ పురుగుల మూలంగా వైద్యశాఖకు చెడ్డపేరు వస్తోంది. అసలు ఆరోగ్యశాఖ అంటేనే రాజకీయ నాయకులు భయపడుతుంటారు. ఆ శాఖ తీసుకోవాలంటేనే ఒకటికి రెండుసార్లు ఆలోచిస్తారు. రాజకీయాల్లో కూడా చాల సెంటిమెంట్లు వుంటాయి. ఒక్కసారి స్పీకర్‌గా పనిచేసిన నాయకుడికి ఇక రాజకీయం వుండదు. మరుసటి ఎన్నికల్లో గెలుపు వుండదు. అప్పటిదాక సాగిన రాజకీయం ఆగమ్యగోచరమౌతుందన్న నమ్మకాలు వున్నాయి. అలాగే మంత్రి వర్గంలో ఏ శాఖకు లేని సెంటి మెంటు కూడా వైద్యశాఖకూ వుంది. ఒక్కసారి వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన ఏ నాయకుడైనా సరే తర్వాత రాజకీయం అంతంత మాత్రమే అనేది అనేక సార్లు రుజువైంది. ఆ సెంటిమెంటే నిజమైంది. అది కేవలం మూఢ నమ్మకం అనుకునేవాళ్లు వుండొచ్చు. కాని నిజమైన సందర్భాలు ఎక్కువగా వుండడంతో వైద్యశాఖ అంటే నాయకులు భయపడతారన్నది కూడా అంతే నిజం. అలా రాజకీయంగా కనుమరుగైన నాయకులు చాలా మంది వున్నారు. ఒక్కరో ఇద్దరో మళ్లీ రాజకీయాల్లో వున్నా చురుకైన పాత్ర పోషించి వారు లేరు. క్రియాశీల రాజకీయాలను ఏలినా వారు లేరు. అంతకు ముందు వున్న రాజకీయ బలం వున్నది లేదు. రాజకీయంగా నిలదొక్కుకునేందుకు తర్వాత వారు పడే శ్రమ అంతా ఇంతా కాదు.

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చెందిన నాగం జనార్ధన్‌రెడ్డి ఎప్పుడైతే వైద్యశాఖ మంత్రి అయ్యారో ఆయన రాజకీయ ప్రస్తానం కుదుపులకు లోనైంది. తర్వాత ఆయన రాజకీయం మునుపటిలా సాగకుండాపోయింది. ఆయన ఎన్ని పార్టీలు మారినా ఆయన రాత పూర్వవైభవం చూసింది లేదు. అలాగే తెలంగాణ వచ్చిన తర్వాత కూడా తొలి ఉప ముఖ్యమంత్రిగా వైద్యశాఖ మంత్రిగా పనిచేసి తాటి కొండ రాజయ్య రాజకీయం అక్కడితో ఆగిపోయింది. ఏదో రకమైన రాజకీయ అడ్డంకులు ఎదురౌతూనే వున్నాయి. ఇప్పటికీ ఆయనకు రాజకీయ భవిష్యత్తు కనిపించడం లేదు. తర్వాత వైద్యశాఖ మంత్రులుగా పనిచేసి వారిలో అప్పటి వరకు కీలకమైన పాత్ర పోషించిన వారి రాజకీయం కూడా అంతంత మాత్రంగానే వుంది. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి రాజకీయం ఆగిపోయింది. తర్వాత ఈటెల రాజేందర్ లాంటి నాయకుడికి రాజకీయం తలకిందులైంది. రాజకీయాల్లో వున్నారంటే వున్నారన్నట్లే కాని ఆయన గత వైభవం లేదన్నది వాస్తవం. ఆరోగ్యశాఖ నిర్వహిం చిన తర్వాత ఎన్నికల్లో గెలిచింది కేవలం ఇద్దరు నాయకులు మాత్రమే వున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్. రాజశేఖరరెడ్డి, తెలంగాణలో హరీష్‌రావు. అయితే ఈ ఇద్దరు వైద్య ఆరోగ్యశాఖను అదనపు శాఖలుగా నిర్వహించిన నాయకులు మాత్రమే. మిగతా నాయకులంతా పూర్తిగా వైద్య ఆరోగ్యశాఖలు నిర్వహించారు. అందులో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన రోశయ్య కూడా వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన తర్వాత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తర్వాత ఈటెల రాజేందర్‌లాగా పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసి గెలిచారు. ఒక్కసారి వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన తర్వాత సుదీర్ఘ కాలం పాటు ఎన్నికల్లో గెలవని నాయకులు వున్నారు. అందులో కోడెల శివప్రసాద్ రెడ్డి వున్నారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత ఆయన ఎన్నికల్లో గెలిచిన స్పీకర్ అయ్యారు. తెలుగుదేశం పార్టీలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రులుగా పనిచేసిన సంబాని చంద్రశేఖర్, శనక్కాయల అరుణ లాంటి వారు రాజకీయాలకు పూర్తిగా దూరమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేసిన ప్రస్తుత ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ తర్వాత ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. తెలంగాణ వచ్చిన తర్వాత స్టేషన్ ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే రాజయ్య అకారణంగా తన పదవిని కోల్పోయారు. తర్వాత ఎన్నికల్లో గెలిచినా, రాజకీయ త్యాగాలతో మొదటికే మోసం తెచ్చుకున్నారు. ఇప్పుడు మళ్లీ ఎమ్మెల్యే అయ్యేందుకు శతవిదాల ప్రయత్నం చేస్తున్నారు. ఆఖరుకు వచ్చే ఎన్నికల్లో టికెట్ వస్తుందో లేదో అన్న డైలమాలోనే వున్నారు. తర్వాత వైద్యశాఖ మంత్రిగా పనిచేసిన లక్ష్మారెడ్డి రాజకీయాలకు దూరమయ్యారు. ఈటెల రాజేందర్ వైద్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పుడే ఇక రాజకీయం అవుట్ అనే వార్తలు వచ్చాయి. అలాగే జరిగింది. తర్వాత అదనపు శాఖగా నిర్వహించిన హరీష్‌రావు గెలిచారు. కాని ప్రభుత్వం పోయింది. ఆయన రాజకీయం ఎటు మలుపు తిరుగుతుందో చెప్పలేం. ఎందుకంటే అదనపు శాఖలుగా చూసిన వైఎస్ రాజశేఖరరెడ్డి, రోశయ్యలు ముఖ్యమంత్రుల య్యారు. మరి తెలంగానలో అదనపు శాఖగా వైద్య ఆరోగ్య శాఖ నిర్వహించిన హరీష్ రాజకీయం ఎటు మలుపు తిరుగుతుందో కాలమే నిర్ణయిస్తుంది. ప్రస్తుతం వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న దామోదర రాజనర్సింహ ఎంతో సౌమ్య స్వభావం వున్న నాయకుడు. ఆయన మంచి తనం కూడా ఆ శాఖ నిర్వహణలో పనికి రాకుండా పోతోందని అంటున్నారు.

మంత్రి మంచి తనాన్ని సాకుగా తీసుకొని కొంత మంది అదికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు అనేకం వస్తున్నాయి. మంత్రి మెతక తనాన్ని అసలుగా తీసుకొని కొంత మంది పెద్దఎత్తున అవినీతికి పాల్పడుతున్నట్లు చెబుతున్నారు. అనేక రకాల విమర్శలు ఎదుర్కొంటున్న డిఎంఅండ్ హెచ్ఓలువున్నారు. వారిలోమొదటి వరుసలో మేడ్చల్, మల్కాజిరిగి డిఎంఅండ్‌హెచ్ఓ ఉమా గౌరీ మీద పెద్ద ఎత్తున ఆరోపణలు వున్నాయి. అటు ప్రభుత్వ వైద్యుల నుంచి మొదలు, ప్రైవేటు ఆసుపత్రులను ఆమె వేదించుకు తింటున్నారని అంటున్నారు. హైదరాబాద్ పరిధిని కూడా తనలో కలుపుకున్న మేడ్చల్, మ ల్కాజిగిరి డిఎంఅండ్‌హెచ్ఓ ప్రైవేడు ఆసుపత్రులను నుంచి పెద్దఎత్తున వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. పత్రికల్లో పుంఖాను పుంకాలుగా వార్త కథనాలు వస్తున్నాయి. పొగలేనిదే నిప్పురాదు. అయినా బాదితులు మీడియా ముఖంగా వీడియోలు కూడా విడుదల చేస్తున్నారు.

నేటిధాత్రికి ఆమె బాదితులు ఎంతో మంది ఫోన్లు చేస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న కష్టాలు చెప్పుకుంటు న్నారు. ఆమె వేదింపులు భరించలేకపోతున్నామంటున్నారు. మహిళా వైద్యులను కూడా ఆమె ఎంతో వేదస్తున్నారని తెలుస్తోంది. ఒక ప్రైవేటు సైన్యం ఏర్పాటు చేసుకొని ఆసుపత్రులకు ఫోన్లు చేసి అనుచరులను పంపించి వసూలు చేస్తుందంటున్నారు. ఏ ఆసుపత్రి నిర్వాహకులు ఎంత ఇవ్వాలో, ఎక్కడ ఇవ్వాలో నిర్ణయిస్తారట. చెప్పిన గడువులోగా అడిగింది ఇవ్వకుంటే ఆసుపత్రిని సీజ్ చేస్తామంటారు. పైగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా కూడ ముందే ఆసుపత్రి సీజ్ చేసి తర్వాత వసూలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెబుతున్నారు. గత గత సంవత్సర కాలంగా ఆమె వేదింపులు భరించలేకపోతున్నామని వైద్యులు, ప్రైవేటు ఆసుపత్రులు గోడు వెళ్లబోసు కుంటున్నారు. అయితే తాను నెల నెల ఎవరికి ఇవ్వాలో వారికి ఇవ్వకుంటే, మీకంటే నాకు ఎక్కువ ప్రెజర్ వుంటుందని ఉమా గౌరీ అంటున్నట్లు కూడా బాధితులు చెబతు న్నారు. అంటే ఆమె నెల నెల పై స్ధాయి పంపిస్తున్నా మన్న మాట ఎవరి గురించి చెబుతోం దన్న దానిపై కూడా పెద్దఎత్తున చర్చ జరుగుతోంది. అందుకే మంత్రి దామో దర రాజనర్సింహ శాఖ పరిస్ధితిని అదు పు చేయకపోతే, జరుగుతున్న అవినీతిని అరికట్టకపోతే, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వానికి, వ్యక్తిగతంగా మంత్రికి చెడ్డ పేరు వస్తుంది. అవినీతి అదికారులపై దర్యాప్తు చేసి పరిస్ధితి చక్కదిక్కపోతే ప్రభుత్వం పరువు పోతుంది.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్ని స్కాన్ చేయ్యండి




# హనుమకొండ జిల్లా "సివిల్ సప్లై ట్రాన్స్‌పోర్ట్" టెండర్లలో "గోల్మాల్"?



## త్వరలో మీ "నేటిధాత్రి"లో ఎక్స్‌క్లూజివ్‌గా

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999